ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 12, ఆగష్టు 2022 16 పేజీలు

# నేడు రక్షాబంధన్

## ప్రేమ, అప్యాయతల బంధం రాఖీపౌర్ణమి


2లో...

ఖమ్మంకల్చరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త
సోదరుడు, సోదరి మధ్య అనుబంధం, ఆప్యాయతలకు ప్రతీక రాఖీపౌర్ణమి. ఆడపిల్లలు ఉన్న ప్రతి ఇంటా ఆ రోజు పండుగ వాతావరణం కనిపిస్తుంది. ప్రేమ, అనుబంధం, సోదర, సోదరీ భావానికి నిదర్శనం రాఖీ పండుగ. ప్రస్తుతం ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా భారతీయులు జరుపుకుంటున్నారు. ఈ రాఖీపౌర్ణమి

# ద్వీపకల్పంలా.. భద్రాద్రి

- గంటగంటకూ పెరుగుతున్న గోదావరి
- చివరి ప్రమాద సూచిక దిశగా పరుగులు
- భద్రాచలం వద్ద 13,98,434 క్యూసెక్కుల నీటి ప్రవాహం
- అనుక్షణం అధికారుల పర్యవేక్షణ
- గత అనుభవంతో వరదలపై పటిష్ట చర్యలు
- పోలీసుల ఆధీనంలో గోదావరి నదీ ప్రవాహం

భద్రాచలం, ప్రభాతవార్త : గోదావరి వరద ఉధృతితో భద్రాద్రి ఏజెన్సీ ద్వీపకల్పాన్ని తలపిస్తోంది. గంటగంటకూ పెరుగుతున్న ప్రవాహంతో లోతట్టు గ్రామాలను ఇప్పటికే వరద చుట్టుముట్టింది. రోడ్లపైకి కూడా వరద చేరడంతో ఇప్పటికే పలు ప్రాంతాలకు రవాణా నిలిచిపోయింది. గోదావరి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు జలాశయాలన్నీ పొంగిపొర్లుతుండడంతో వరద ఉధృతి మరింతగా పెరిగిపోతోంది. గురువారం రాత్రి 12గంటల సమయానికి భద్రాచలం వద్ద గోదావరి 52.5 అడుగులకు చేరుకుంది.

2లో..

## ఏజెన్సీని చుట్టుముడుతున్న వరద






## పోలవరంతో ముప్పు తప్పదు

పోలవరానికి వ్యతిరేకంగా కదం తొక్కనున్న అఖిలపక్షం



# ఖమ్మం వైద్య కళాశాలకు అనుమతులు


2 లో...

## సీఎం కేసీఆర్‌కు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృతజ్ఞతలు

ఖమ్మంవైద్యవిభాగం ఆగస్టు 11 ప్రభాతవార్త
ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటు, అనుబంధంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సీఎంకు మెడికల్ కాలేజీ మంజూరు చేయడం పట్ల ఖమ్మం జిల్లా పక్షాన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తర్వు కాపీని సీఎం కేసీఆర్ ప్రగతిభవన్‌లో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ

# త్రివర్ణ పతాకం రెపరెపలు

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫ్రీడం రన్ విజయవంతం
- వేలాదిగా తరలివచ్చిన యువకులు, విద్యార్థులు, అధికారులు
- దేశ సమగ్రతకు కంకణబద్ధులు కావాలని పిలుపు

వివరాలు లోపలి పేజీల్లో




16లో...

## బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి

- మతాల పేరుతో అల్లర్లకు ప్రేరేపిస్తున్నారు
- పోడు రైతులకు పట్టాలివ్వాలి
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క డిమాండ్

## గిరిజన ఆణిముత్యాలు

- చర్ల కీర్తిని ఇనుమడింపజేశారు
- సీ.ఐ అశోక్

4లో...



# ద్వీపకల్పంలా భద్రాద్రి

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి గడియ గడియకు పెరుగుతూ ఉగ్రరూపం దాల్చి గురువారం రాత్రి 9 గంటలకు 52.5 అడుగుల వద్ద ప్రవహిస్తున్నది. గోదావరి ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగి గత మూడు రోజుల నుండి భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చి రెండవ ప్రమాద హెచ్చరిక (48 అడుగులు)

దాటి చివరి ప్రమాద హెచ్చరిక (53 అడుగులు)కు చేరువలో ప్రవహిస్తుంది. భద్రాచలం వద్ద 13,98,434 క్యూసెక్కుల నీటితో గోదావరి ప్రవహిస్తుంది. నేటికి భద్రాచలానికి ఎగువ ప్రాంతాలైన కడెం ప్రాజెక్టు, మేడిగడ్డ, కాళేశ్వరం, సీతమ్మ బ్యారేజ్‌ల వద్ద గంట గంటకు వరద ఉధృతి పెరుగుతూనే ఉంది. దీనిని బట్టి భద్రా చలం వద్ద శుక్రవారం సాయంత్రానికి 55 అడుగుల వర కు గోదావరి చేరవ చ్చునని, లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉం డాల ని అవసరమైన చోట్ల పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి తరలించాలని కలెక్టర్ అనుదీప్ ఆదేశాలు జారీ చేశారు.

**-గోదావరి జలప్రళయం .. భద్రాద్రి అష్టదిగ్బంధనం**

భద్రాచలం వద్ద గోదావరి 53 అడుగులకు చేరువ అవ్వడంతో భద్రాచలం నుండి చర్ల వైపు, భద్రాచలం నుండి కూనవరం వైపు, భద్రాచలం నుండి బూర్గంపహాడ్ వైపు జాతీయ రహదారులు జలదిగ్బంధంతో మూసుకుపోయాయి. దీంతో ప్రజారవాణా ఎక్కడి అక్కడే స్థంభించిపోయింది. భద్రాచలం నుండి ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వెళ్ళు భారీ వాహనాలు భద్రాచలం పట్టణం నందు నిలిచిపోయాయి. ఇప్పటికే గత నెలలో సంబవించిన గోదావరి పెను ముప్పు నుండి కోలుకుని అనేక కుటుంబాలు ప్రస్తుతం ప్రవహిస్తున్న గోదావరి ఉధృతికి భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనికి తోడు మూడు రోజుల నుండి గోదావరి అంగుళం అంగుళం పెరగడమే కానీ ఎక్కడ ఒక్క అంగుళం కూడా తగ్గిన దాఖలాలు లేకపోవడంతో సరైన సమాచారం తెలియక భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ముప్పు ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా ప్రజారవాణా నిలిచిపోవడంతో ముప్పు గ్రామంలో నిత్యావసర వస్తువుల రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. ఇప్పటికే సర్వం కోల్పోయిన ముప్పు ప్రాంత ప్రజలు ఏమి తినాలో, ఎలా బతకాలో తెలియక ఇంకా దాతలు ఇచ్చిన నిత్యావసర వస్తువుల మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

**-అనుక్షణం అధికారుల పర్యవేక్షణ**

ఉధృతంగా పెరుగుతున్న గోదావరి నుండి ఎటువంటి సంఘటనలు అయినా ఎదుర్కోవడానికి అధికారులు మానసికంగా సిద్ధమైనట్లు తెలుస్తున్నది. గత నెల సంబవించిన గోదావరి ఉప్పెన అనుభవాల దృష్ట్యా భద్రాచలం పట్టణంలో మురికి నీరు నిల్వ లేకుండా అదేవిధంగా గోదావరి నీరు స్లూయిస్‌ల ద్వారా పట్టణంలోకి ప్రవేశించకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు తెలుస్తున్నది. గోదావరి వరద ఉధృతి ఎన్ని అడుగులు వచ్చినా ఏ విధంగా ఎదుర్కోవాలనే ఒక ప్రత్యేక ప్రణాళికలతో జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేసినట్లు తెలుస్తున్నది. రెండు రోజుల నుండి వర్షాలు ఆగడంతో భద్రాచలం రామాలయ పరిసర ప్రాంతాలు ఊపిరి పీల్చుకున్నవి. మరొక సారి మురికినీటితో రామాలయం ప్రాంతం మొత్తం నిండిపోయే ప్రమాదం ఉందని భయభ్రాంతులకు గురైన ప్రజలకు జిల్లా కలెక్టర్ మనోధైర్యం కల్పిస్తూ యుద్ద ప్రాతిపదికన కరకట్ట స్లూయిస్‌ల వద్ద భారీ మోటార్‌లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా జాతీయ రహదారులపై వరద నీరు ప్రవహించే ప్రతి చోట పోలీసు పహారా ఏర్పాటు చేసి రాకపోకలను ఎక్కడిక్కడ నిలిపివేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపహాడ్, మండలాల్లో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపి సిద్ధంగా ఉంచారు.

**-పోలీసుల ఆధీనంలో గోదావరి నదీ పరివాహకం**

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరిని చూడడానికి భద్రాచలం పట్టణంతో పాటు సారపాక పరిసర ప్రాంత ప్రజలు తండోపతండాలుగా గోదావరి బ్రిడ్జిపైకి మరియు కరకట్టపైకి చేరడంతో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం ఎస్పీ ఆధ్వర్యంలో భారీ కేడ్లను ఏర్పాటు చేసి ప్రజలను ఎవరిని అటు బ్రిడ్జి మీదకు కానీ, ఇటు కరకట్ట మీదకు కానీ ప్రవేశించకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీనితో రక్షణ చర్యలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడుతున్నా .. మరోవైపు గోదారమ్మ తల్లిని కల్లారా చూసుకుని, పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించి నది హారతులు నిర్వహించే అవకాశం కోల్పోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరకు ప్రజలకు, అధికారులకు వారధిగా పనిచేస్తూ అనుక్షణం సమాచారాన్ని అందజేసే మీడియాపై కూడా ఆంక్షలు విధించడం గమనార్హం.




# పోలవరంతో ముప్పు తప్పదు

**-పోలవరానికి వ్యతిరేకంగా కదం తొక్కనున్న అఖిలపక్షం**

**-భద్రాద్రి మనుగడకు కరకట్టే శరణ్యం**

**-వివిధ విధాలుగా ఉద్యమాలకు సిద్ధం అవుతున్న రాజకీయ పార్టీలు**

**-అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్ర ముంపు ప్రాంతాలలో పర్యటన**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య అద్యక్షతన గురువారం పోలవరం నిర్మాణానికి వ్యతిరేకంగా, భద్రాచలం అభివృద్ధిని ఆకాంక్షిస్తూ అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చందా లింగయ్య పాల్గొనగా దీనితో పాటు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, సీపీయం నియోజకవర్గ ఇంచార్జ్ మచ్చ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుడగం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. పోలవరం నిర్మాణం భద్రాచలం డివిజన్ పాలిట శాపంగా మారిందని, ఇటీవల సంబవించిన వరదల్లో భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలతో పాటు ముంపు మండలాల ప్రజలు అల్లాడి పోయారని, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని మెట్ట ప్రాంతాలకు తరలిపోయారని అన్నారు. పూర్తిగా నిరాశ్రయులుగా ముంపు ప్రాంత ప్రజలను చూస్తుంటే మనస్సు తరుక్కు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు , ప్రజాసంఘాలు కలిసి పోలవరంకు వ్యతిరేకంగా భద్రాచలాన్ని కాపాడుకోవడానికి అవసరమైన కరకట్ట పొడువు, ఎత్తు పెంచడం, భద్రాచలంను ఆనుకుని ఉన్న 5 పంచాయతీలను భద్రాచలంలో కలపడం వంటి వాటిపై పోరాటాలకు సిద్ధమవుదామని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య మాట్లాడుతూ .. పోలవరం ప్రాజెక్టు వలన వాజేడు నుండి చింతూరు వరకు 11 మండలాల ప్రజలు పూర్తి నిరాశ్రయులవుతున్నారని, గిరిజన జాతి సంస్కృతి విచ్ఛిన్నం అవుతున్నాయని, ఇది గిరిజన మనుగడకే ముప్పు అని, ఇటువంటి ప్రాజెక్టును ఎత్తును తగ్గించే విధంగా ఉద్యమ బాట పట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ .. భద్రాచలంలోని ప్రశాంతంగా నిద్రపోవాలంటే రక్షణ కవచంగా ఉన్న కరకట్టను పటిష్టం చేయాలని, దీనికి అవసరమైన పంచాయతీలు కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, ఎటపాక, పురుషోత్తపట్నం, గుండాల పంచాయతీలను భద్రాచలం మండలంలో కలిపి కరకట్టను దుమ్ముగూడెం నుండి నెల్లిపాక వరకు ఎత్తు పెంచి, పొడిగించాలని దీనితో పాటు స్లూయిస్‌లను పటిష్టం చేసి వీటి వెమ్మట పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. దీని కోరం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సాధించే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటానికి సిద్ధమని, ఇప్పటికే ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చామని తెలిపారు. అనంతరం సీపీయం నియోజకవర్గ ఇంచార్జ్ మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. భద్రాచలంనకు ఐదు పంచాయతీలను కలపడం చారిత్రక అవసరమని, దీని ద్వారానే కరకట్ట పొడిగించడం సాధ్యమవుతుందని, దీని కోసం ఈ నెల 13,14 తారీఖులలో డివిజన్ వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలకు సీపీయం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అదే విధంగా భద్రాచలం భద్రత కోసం ఆఖిలపక్షం తీసుకునే నిర్ణయాల్లో తాము ఎప్పటికి ముందుటామని తెలియజేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీపీఐ, సీపీయం పట్టణ అధ్యక్షులు సునీల్, గడ్డం స్వామి, సీపీయం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు మర్ల పాటి నాగేశ్వరరావు, వివిద పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్ర ముంపు ప్రాంతాలలో పర్యటన**

పోలవరం ప్రాజెక్టు వలన ముంపుకు గురవుతున్న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల పరిధిలోని మండలాలను జాతీయ స్థాయి నాయకులతో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థానిక అఖిలపక్ష రాజకీయ నాయకులు, ఆదివాసీ, ప్రజాసంఘాలతో కలిసి కార్యాచరణ సాధన సమితి(జేఏసీ) ఏర్పాటు చేయనున్నట్లు జాతీయ కన్వీనర్ చందా లింగయ్య తెలియజేశారు. ఈ కమిటీలో కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యే పొదెం వీరయ్య, సీపీయం నుండి మాజీ పార్లమెంట్ సభ్యులు పీ.మధు, ఎం.బాబురావు, తెలుగుదేశం పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వంతల రాజేశ్వరి, సీపీఐ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కే.రామకృష్ణ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా సీపీఐ కార్యదర్శులు సాబీర్‌పాషా, రావులపల్లి రాంప్రసాద్, సీపీయం పార్టీ నుండి పీ.సుదర్శన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ మచ్చ వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ పార్టీ నుండి కెచ్చెల రంగారెడ్డి, ప్రజాసంఘాలు, ఆదివాసీ నాయకులు, తదితరులు ఈ నెల 16,17 తారీఖుల్లో ముంపు మండలాల్లో పర్యటించనున్నట్లు చందా లింగయ్య తెలియజేశారు.

# ఖమ్మం వైద్య కళాశాలకు అనుమతులు

(మొదటి పేజీ తరువాయి..)

అజయ్‌కుమార్‌కు అందజేశారు. ఖమ్మం జిల్లాకు మెడికల్ కళాశాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఉమ్మడి జిల్లా ప్రజల, విద్యార్థుల చిరకాల కోరిక నెరవేరిందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతోషం వ్యక్తం చేసి సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రజల కల నెరవేరిందని, ఏళ్ల నిరీక్షణకు తెరపడిందని మంత్రి పువ్వాడ అన్నారు. ఇచ్చిన హామీ అమల్లోకి వచ్చిందని, మౌలిక వసతుల కల్పన,



నూతన భవనాల నిర్మాణానికి రూ.166 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ విద్యాసంవత్సరం నుండి మెడికల్ కళాశాలను ప్రారంభించనున్నదని ఈ మేరకు వంద మెడికల్ సీట్లను కేటాయించిందన్నారు. విద్యార్థుల తరగతుల నిర్వహణ, ప్రొఫెసర్లు, నర్సింగ్ కళాశాలకు అనువుగా ఉన్న ప్రస్తుత కలెక్టరేట్ భవనాల సముదాయం, ఆర్‌అండ్‌బి శాఖలకు సంబంధించిన స్థలాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించనున్నదని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చెప్పారు.

# నేడు రక్షాబంధన్

(మొదటి పేజీ తరువాయి..)

రోజున సోదరీమణులు... ఉదయాన్నే లేచి స్నానం చేసి... కొత్తబట్టలు వేసుకుంటారు. పూజ ప్లేట్‌లో.. కొవ్వొత్తులతో డెకరేషన్ చేస్తారు. అందులో రాఖీ, స్వీట్ ఉంచుతారు. ముందుగా అన్న నుదుటిపై బొట్టు పెడతారు. రాఖీ కడుతూ... అన్న ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతారు. ఆ తర్వాత స్వీట్ తినిపిస్తారు. సోదరులు డబ్బు, గిఫ్టులను.. సోదరీమణులకు ఇస్తారు. రక్షాబంధన్ రోజు భద్రకాలానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని వేద పండితులు వివరిస్తున్నారు. భద్రకాలంలో రాఖీ కట్టించుకోవడం అశుభం అని స్పష్టం చేస్తున్నారు. రాఖీ కట్టేందుకు శుభముహూర్తం ఉండాలని అందరూ భావిస్తారు. అయితే ఈ శుభ ముహూర్తం ఆగస్టు 11న రాత్రి 8.52 నుంచి 9.12 వరకు ఉంది. అంటే ఈ సమయం మధ్యలో సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టవచ్చు. అయితే రాత్రి సమయాన్ని చాలా మంది పట్టించుకోఉ. అటు ఆగస్టు 12న కూడా పూర్ణిమ తిథి ఉండటంతో ఆరోజు ఎప్పుడైనా రాఖీ కట్టవచ్చని జ్యోతిష్య నిపుణులు వెల్లడిస్తున్నారు. కాబట్టి రాఖీ పండుగను ఆగస్టు 12న జరుపుకుంటే ఎలాంటి అభ్యంతరాలు ఉండవని స్పష్టం చేస్తున్నారు. రాఖీపండుగ, శ్రావణమాసంలోని శుక్లపక్ష పౌర్ణమి తిథిని శ్రావణపౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, రాఖీపౌర్ణమి అని పిలుస్తారు. అన్న, చెల్లెళ్లు... అక్క తమ్ముళ్లు... ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ రాఖీ పండుగ. తోడబుట్టిన వారు జీవితాంతం తమకు అండగా ఉండాలని, ప్రతీక్షణం రక్షణ కల్పించాలని కోరుతూ ఆడపడుచులు, అన్నతమ్ముళ్లకు రాఖీ కడతారు. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షణగా ఉంటానని రక్షాబంధనం ద్వారా తెలియజేస్తారు. అంతటి పండుగను దేశంలో అన్ని మతాల వారు జరుపుకుంటున్నారు. ముఖ్యంగా హిందువులకు ప్రధానమైన పండుగల్లో ఇదీ ఒకటి. దీనికి చారిత్రక ప్రాశస్త్యం ఉండటం వల్ల ఈ రోజుల్లో రక్షాబంధన్‌కి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ సంవత్సరం ఆగస్ట్ 12న ఈ పండుగను జరుపుకుంటున్నారు. సోదరి, సోదరుడి మధ్య ప్రేమ అనుబంధాల పండుగ అదే రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి.

# సుర్దేపల్లి వాగులో ఇద్దరు గల్లంతు - ఒకరు మృతి

## -సుర్దేపల్లిలో తీవ్ర విషాదం

*నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండలంలోని సుర్దేపల్లిలో గురువారం విషాదం చోటుచేసుకుంది. చేపల వేటకు వెళ్ళి గల్లంతైన యువకుడిని వెతికేందుకు వెళ్ళిన డిఆర్ఎఫ్‌కు చెందిన గజఈతగాడు ఒకరు మృతి చెందగా మరొకరు గల్లతైనారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చెన్నారం గ్రామంకు చెందిన పగడాల రంజిత్ (20) అనే యువకుడు గురువారం సుర్దేపల్లి వద్ద గల పాలేరు వాగులో చేపలు పట్టేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు వాగులో పడి గల్లంతైనాడు. విషయం తెలుసుకున్న స్దానికులు నేలకొండపలి పోలీసులకు సమాచారం అందచేయటంతో స్దానిక ఎస్సై జి.స్రవంతి సంఘటనా స్దలంకు చేరుకుని జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం చెప్పారు. దీంతో ఖమ్మం నుంచి డిఆర్ఎఫ్‌కు చెందిన నలుగురు గజఈతగాళ్ళను ఇక్కడికి రప్పించారు. పాలేరు వాగులో గజఈతగాళ్ళు నలుగురిలో వెంకటేష్,








ప్రవీణ్‌లు లైఫ్ జాకెట్‌లు ధరించి తాళ్ళ సాయంతో వాగులో వెతికేందుకు దిగారు. మరొక ఇద్దరు గజఈతగాళ్ళు తాడు చివరలను పట్టుకుని ఒడ్డున ఉన్నారు. వాగు లోని చెక్‌డ్యామ్ వద్ద వెతికేందుకు గజఈతగాళ్ళు వెంకటేష్, ప్రవీణ్ వెళ్తుండగా ఒక్కసారిగా ఇద్దరు మునిగి పోయారు. అప్రమత్తమైన అధికారులు మరొక ఇద్దరు గజఈతగాళ్ళను వాగులోకి దింపి వెతికించగా గజఈతగాడు వెంకటేష్ మృతదేహం లభించింది. మరొక గజఈతగాడు ప్రవీణ్ అచూకి దొరకలేదు. మృతి చెందిన గజఈతగాడు వెంకటేష్ స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలంలోని ఎం.వెంకటాయ పాలెం కాగా, గల్లంతైన మరొక గజఈతగాడు ప్రవీణ్ స్వగ్రామం చింతకాని మండలంలోని నాగులవంచ గ్రామంకు చెందిన వారని తెల్సింది. నేలకొండపలి ఎస్సై జి.స్రవంతి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఎంపిడివో కే.జమలారెడ్డి సుర్దేపల్లి వాగు వద్ద దగ్గర ఉండి పనులను పర్యవేక్షించారు. ఈ విషయం తెల్సిన వెంటనే పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సంఘటనా స్దలంకు చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆతర్వాత సంఘటనా స్దలంకు ఖమ్మం రూరల్ ఏసిపి బస్వారెడ్డి, కూసుమంచి సిఐ సతీష్ చేరుకుని వివరాలు తెలుసుకుని విచారణ జరుపతున్నారు.

# రైలు కిందపడి గుర్తు తెలియని యువకుని దుర్మరణం

*మధిర,ఆగస్టు 11, ప్రభాతవార్త :*

మధిర రైల్వే జీఆర్పి స్టేషన్ పరిధిలోని తొండల గోపవరం రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని రైలు నుండి జారిపడి ఒక యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..... తెల్లవారుజామున తొండల గోపవరం రైల్వే స్టేషన్‌లో మధిర వైపు హోం సిగ్నల్ వదనద కెఎం.నెం. 537/32-34డౌన్ లైన్ రైలు పట్టాలపై ఈ మార్గంలో ప్రయాణించిన రైలు నుండి కిందపడి ఒక గురునత తెలియని యువకుడు (20) మరణించినట్లు తెలిపారు. మృతుని వదనద ఏలాంటి ఆధారాలు లభించలేదన్నారు. విషయాన్ని తెలుసుకొని సంఘటన స్దలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచినట్లు హెచ్‌సి తెలిపారు. ఖమ్మం జీఆర్పీ ఎస్సై భాస్కర్‌రావు కేసు నమోదు చేయగా తాను దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి తెలిపారు. పై పోటోలో ఉన్న మృతుడినీ గుర్తించిన వారు ఎవరైనా ఇతనికి సంబందించిన వివరాలు 9440700041,9963641484 ఈ ఫోన్ నెంబర్లకు తెలిపాలని ఎస్సీ వేణుగోపాల్‌రెడ్డి



కోరారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

*చంద్రుగొండ, ఆగస్టు 11 - ప్రభాతవార్త:*

మండలంలోని తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన షేక్ నాగుల్‌మీరా (30) అనే వ్యక్తి విద్యుత్‌షాక్‌తో మృతి చెందారు. గురువారం రక్షాబంధన్ కోసం తన ఇంటికి చెల్లెలు రాఖీ కట్టేందుకు వస్తారని ఆశతో తన భార్యకు ఇంటి పనుల్లో సహకరిస్తున్నాడు. ఈ సమయంలో ఇంట్లోనే పనులు చేస్తుండగా ప్రమాదశవాత్తు విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య మైబూబీ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అటు భార్య, ఇటు చెల్లెలు, తన బిడ్డలు, బంధువులు రోధిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది. గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందడం తమకంతో బాధను కలిగిస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఉప సర్పంచ్ రామారావు మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులకుసంతాపం తెలిపారు.

## పవర్‌లైన్ టవర్ మెటీరియల్ చోరీ..

*మణుగూరు క్రైమ్,ఆగస్టు 11 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా సింగరేణికి సంభదించిన పవర్ లైన్ టవర్ పనులు భవేష్ ఇన్ఫ్రా కంపెనీ సిబ్బంది గత రెండు నెలలుగా పట్టణ పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. బుధవారం టవర్ పనుల నేపథ్యంలో ఇన్ఫ్రా సిబ్బంది పవర్‌లైన్ టవర్ మెటీరియల్‌ను అంబేడ్కర్ సెంటర్ సమీపంలోని 220 కెవి సబ్‌స్టేషన్ వద్ద జాగ్రత్త పరిచారు. అదేరోజు అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రూ. 5లక్షలు విలువ గల పవర్ లైన్ టవర్ మెటీరియల్‌ను చోరీ చేశారని,మిగతా టవర్ మెటీరియల్‌ను కూడా వాచ్‌మెన్ కేకలు వేయడంతో వదిలి పారిపోయారని మెటీరియల్ లేక పోవడంతో పనులు నిలిచిపోయాయని ఇన్ఫ్రా సూపర్ వైజర్లు ఎం .నవీన్ కుమార్. సయ్యద్ రమీజ్‌లు స్ధానిక స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ప్రభాతవార్తకు తెలిపారు.

## 2కె ఫ్రీడం రన్ విజయవంతం

*కామేపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:*

75వ,స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా గురువారం కామేపల్లిలో నిర్వహించిన 2కె ఫ్రీడం రన్ విజయవంతమైంది. కామేపల్లి క్రాస్ రోడ్డు నుండి మండల కేంద్రం వరకు రన్ నిర్వహించారు.వేడుకలను పురస్కరిం చుకొని రూపొందించిన టీ షర్టులు ధరించి త్రివర్ణ జెండాలను చేతబట్టి భారీ రన్ నిర్వహించారు. సింగరేణి రూరల్ సీఐ ఆరిఫ్ అలీ ఖాన్, కామేపల్లి ఎస్సై అన్నం కిరణ్‌కుమార్,ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, తాహాశీల్దార్ జి.కృష్ణ, ఎంపీవో జీవిఎస్, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, ఏపీవో ఏ.శ్రీరాణి, సర్పంచ్‌లు అజ్మీర రాందాస్ నాయక్,జర్పల రామారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు వి.లలితమ్మ, ఎం.పార్వతి, పంచాయితీ కార్యదర్శులు పెంద్ర అనిల్‌కుమార్, రవి రన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.కాలినడకన మండల కేంద్రానికి చేరుకొని ప్రధాన సెంటర్‌లో మానవపహారం నిర్వహించారు.విద్యార్ధులు,యువజనులు, గ్రామస్దులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు,అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, 108 సిబ్బంది,మహిళలు పాల్గొని మానవహారం నిర్వహించారు. కామేపల్లిలో కోలాహలంతో పండుగ వాతావరణం సంతరించు కుంది.

## 2 కే రన్ విజయవంతం

*అన్నపురెడ్డిపల్లి, ప్రభాతవార్త*

75 వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన 2 కే రన్ కువిశేష స్పందన లభించింది. తెల్లవారుజామున 6 గంటలకు శివాలయం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకునిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట చరిత్ర నేటి తరానికే తెలిపేందుకేప్రభుత్వం ఈ వజ్రోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. ఈ 2 కే రన్‌లో తహశీల్దార్ భద్రకాళి, యం.పి.డి.ఓ రేవతి,యస్.ఐ విజయ, విద్యాశాఖాధికారి సత్యనారాయణ, సర్పంచ్ పద్మ, యం.పి.పి లలిత, జడ్పీటిసి లాలమ్మ, పలువురుప్రజా



ప్రతినిధులు, ఐ.కే.పి, అంగన్‌వాడీ, ఆశాలు, గురుకులాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్ధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో



*కామేపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :*

కామేపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్ధులను మెను వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్ధులకు వండిన ఆహార పదార్దాలను, వంటశాలను పరిశీలించి పరిశుభ్రమైన రుచికరమైన ఆహారాన్ని విద్యార్ధులకు అందించాలని వర్కర్లకు సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.అదే విధంగా క్రీడా మైదానం,ఓపెన్ వెల్‌ను పరిశీలించారు.క్రీడా మైదానంలో గ్రావెల్ అవసరాన్ని వారి దృష్టికి ప్రధానోపాధ్యాయులు డీఎస్ నాగేశ్వరరావు, పీడీ నెహ్రూ తీసుకురాగా వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో జీవి సత్యనారాయణ, ఏపీవో శ్రీరాణి, రాజు, హెచ్‌డబ్ల్యువో బి.వసంత, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడి పనుల పరిశీలన

*కామేపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి పథకం క్రింద నిర్వహిస్తున్న పనులను ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ గురువారం పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు,నాణ్యతా ప్రమాణాల ఆధారంగా పనులను నిర్వహించాలని కోరారు.పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.పనుల నిర్వహణకు సంబంధించిన వివరాలను ఎంపీడీవో సంబంధిత ఏఈ మూర్తి, ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్‌లను అడిగి తెలుసుకున్నారు.

## ఆజాదీకా గౌరవ పాదయాత్రను విజయవంతం చేయండి

*తల్లాడ, ఆగష్టు 11, ప్రబాతవార్త*

ఎఐసిసి,పిసిసి పిలుపు మేరకు ఖమ్మం జిల్లాలో సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క , పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన కారణంగా కూసుమంచి నుండి విఎం బంజర వరకు 75 కిలో మీటర్ల ఆజాదికా గౌరవ పాదయాత్ర చేస్తున్నారని తల్లాడ మండల కాంగ్రెస్ అద్యక్షులు కాపా సుధాకర్ తెలిపారు అందులో భాగంగా ఈనెల 12న తల్లాడ మండలం స్టేజీ పినపాక గ్రామం నుండి సాయంత్రం 4 గంటలకు ప్రారంభం అవుతుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలోని సంతపాకల ప్రాంతంలో అనారోగ్యంతో బాలు అనే యువకుడు మరణించడం జరిగింది. సదరు వ్యక్తి మతిస్థిమితం లేక సంతపాకల ప్రాంతంలో ఉంటూ అనారోగ్యంతో మరణించాడు. కాగా స్ధానికులు పోలీస్‌లకు సమాచారం అందించగా ఎస్ఐ చల్లా అరుణ మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనంతరం మేజర్ పంచాయతీకి అప్పగించి చిట్టి తల్లి సేవా సమితి ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నారంవారిగూడెం సర్పంచ్ మనుగొండ వెంకటముత్యం, స్ధానిక సర్పంచ్ అట్టం రమ్య, ఎంపిటిసి వేముల భారతి, ప్రతాప్, నారం సీతారామ్‌సింగ్, అంబులెన్స్ బాజీ, ఇఓ హ రికృష్ణ, రవిశేఖర్, బాబు, రాకేష్, అల్లం రమేష్, నర్సింహారావు, శేషు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి -తహసీల్దార్ భగవాన్ రెడ్డి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



భద్రాద్రి జిల్లా బూర్గపహాడ్ (ప్రజా వాక్యం) న్యూస్ దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి 75వ స్వాతంత్ర్య దినోత్సవంలో అడుగు పెడుతున్నందుకు గర్వకారణం అని చెప్పుకోవాలని బూర్గంపహాడ్ మండలంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని తహసీల్దార్ భగవాన్ రెడ్డి ప్రజలకు జాతీయ జెండాలు ఇంటింటికి తిరుగుతూ పంచారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారతదేశ కీర్తిని దశదిశలా వ్యాపించేలా వజ్రోత్సవాలను మండల అధికారులు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరుగుతూ జాతీయ జెండా ప్రాముఖ్యాన్ని వివరిస్తున్నారు. చిన్ని, పెద్దా అని తేడాలేకుండా అందరికి మువ్వెన్నల జెండాలు ఇళ్లు, ఇళ్లు తిరిగి పంచుతూ దేశభక్తిని పెంపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వివేక్ రామ్, ఎస్ఐ సురేష్, జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సర్పంచ్, ఎంపీఓ సునీల్ మరియు మనం ఫౌండేషన్ అధ్యక్షులు కుమ్మరిపల్లి నాగరాజు పాల్గొన్నారు.

## త్యాగధనుల కృషిని స్మరిస్తూ నివాళుర్పించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది

**-జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

సారపాక, ప్రభాతవార్త :



స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో బాగంగా సారపాకలో పట్టణంలో ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని జెండా ఊపీ బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ వజ్రోత్సవాలలో భాగస్వాములై దేశప్రతిష్టతను ప్రపంచానికి చాటాలని అన్నారు. దేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించేందుకు అనేక మంది త్యాగధనులు కృషి చేశారని, వారిని స్మరిస్తూ నివాళులర్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ప్రజలలో జాతీయ భావాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం 15 రోజుల పాటు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల తహసిల్దార్ భగవాన్‌రెడ్డి ఎంపీడీవో వివేక్‌రామ్, బూర్గంపహాడ్ ఎస్సై దారం సురేష్, ఐటీసీ అధికారులు, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు, స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక యువత పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాద్రిలో అత్యంత ఉత్సాహభరితంగా సాగిన 2కే రన్

**-స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిన 2కే రన్**

భద్రాచలం ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు పంద్రాగష్టు వజ్రోత్సవ వేడుకలను ఈ నెల 8వ తారీఖు నుండి భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఘనంగా మొదలయ్యాయి. ఇందులో భాగంగా గురువారం భద్రాచలం స్థానిక జూనియర్ కళాశాల మైదానం నుండి బ్రిడ్జి సెంటర్‌లో ఫారెస్టు చెక్‌పోస్టు వరకు ఏఎస్పీ రోహిత్‌రాజ్, ఐటిడిఏ గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవీ ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా 2కే రన్ కొనసాగింది. ఉత్సాహభరితంగా మొదలైన 2కే రన్‌లో భద్రాచల పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సేవా సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు, పోలీసు శాఖ, సిఆర్‌పిఎఫ్, రెవెన్యూ, విద్య శాఖల అధికారులతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు వందలాది సంఖ్యలో పాల్గొని జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రతి ఒక్కరు జాతీయ జెండాను చేపూని గుండెల నిండా స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపుకుని భద్రాచలంలోని ప్రతి వీధి వీధి "భారత్ మాతా కీ జై" అనే నినాదంతో ఉత్సాహభరితంగా 2కే రన్ నిర్వహించి చివరగా భద్రాచలం బ్రిడ్జి వద్ద గల ఫారెస్టు చెక్‌పోస్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్‌రాజ్ మాట్లాడుతూ .. ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో అనేకమంది మహానుభావులు ప్రాణాలు అర్పించి, ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించిన స్వాతంత్ర్యం నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలో అడుగు పెట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వం వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం సంతోషించాల్సిన విషయమని, భద్రాచలం ప్రజలను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరిలో అనువనువునా దేశభక్తి కనపడుతుందని



కొనియాడారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవీ మాట్లాడుతూ .. ఎందరో మహనీయులు పోరాటాలు జరిపి మనకు మన దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించారని, ఇప్పటి వరకు మనకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలో అడుగు పెట్టామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయుల ఎలా పోరాటాలు జరిపారో వారిని స్ఫూర్తిగా తీసుకుని మనం కూడా వారి అడుగుజాడల్లో నడిచి అందరి మన్ననలు పొందాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, ఏటిడివో నరసింహారావు, క్రీడల అధికారి డా.వీరునాయక్, తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్, టౌన్ సీఐ నాగరాజురెడ్డి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది రంగయ్య, బావసింగ్, సర్వేశ్వరదొర ఎం.ప్రసాద్, రమణమూర్తి, గ్రీన్‌భద్రాద్రి కార్యవర్గం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొర్సా ఎర్రయ్య మృతి పార్టీకి తీరని లోటు -సీపీయం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు కొర్సా యర్రయ్య అకాల మృతి పార్టీకి తీరని లోటని సీపీయం పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. ఆర్లగూడెం గ్రామానికి చెందిన సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు కొర్సా యర్రయ్య, అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. మృతదేహాన్ని సీపీయం మండల కమిటీ సభ్యుడు గురువారం సందర్శించి యర్రయ్య మృతదేహంపై సీపీయం పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. 1988 నుండి ఆర్లగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి యర్రయ్య ఎనలేని పోరాటాలు చేశారని, ఆయన ఆశయ సాధనాల కోసం కార్యకర్తలు రానున్న రోజుల్లో ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యర్రయ్య కుటుంబసభ్యులు సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. సరియం కోటేశ్వరరావు, మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, బైరెడ్డి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆణిముత్యాలు

**-చర్ల కీర్తిని ఇమడింపజేశారు**

**-సీ.ఐ అశోక్**

చర్ల, ప్రభాతవార్త :

బంగ్లాదేశ్‌లోని ఢాకాలో జరిగిన సౌత్ ఏషియన్ టార్గెట్ బాల్ టోర్నమెంట్ ఎంపికై ఆ పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరిచి స్వదేశానికి తిరిగివచ్చి గురువారం స్వగ్రామమైన చర్లకు చేరుకున్న గిరిజన ఆణిముత్యాలు ఇర్పా సంఘమిత్ర (అండర్ 19 గోల్డ్ మెడల్) సోడె సాయివిజన్ (సిల్వర్ మెడల్ ఇన్ సీనియర్ లెవల్) ఇర్ప అనిత (సిల్వర్ మెడల్ ఇన్ ఉమెన్స్)లను గురువారం చ్లలో పలువురు ఘనంగా సన్మానించారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సీ.ఐ అశోక్ పాల్గొని విజేతలను ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన చర్లలో పుట్టి దేశం తరుపున పాల్గొని విజేతలుగా నిలవడం చర్లకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ గిరిజన ఆణిముత్యాలను స్ఫూర్తిగా తీసుకుని ఈ ప్రాంత క్రీడాకారులు ముందుకు సాగాలని అన్నారు. మారుమూల గిరిజన యువతలో అపారమైన క్రీడానైపుణ్యం దాగి ఉందని, దీనిని గుర్తించామని అన్నారు. ఇప్పటికే



పలు దఫాలుగా పోలీసు శాఖ తరుపున క్రీడా పోటీలు నిర్వహించి వారిలో ఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికి తీయడం జరిగిందన్నారు. ఎందరో క్రీడాకారులకు ప్రోత్సాహం అందించామని, అదేవిధంగా అంతర్జాతీయ టార్గెట్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు, సోడె సాయి, వినయ్, ఇర్పా అనిత, ఇర్పా సంఘ మిత్రులకు సైతం ప్రోత్సహించడం జరిగిందన్నారు. నేడు మెడల్స్ తిరిగి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు విద్యార్థులను ప్రోత్సహించేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన తెలిపారు. తాము టోర్నీలో పాల్గొనేందుకు చాలా ఇబ్బందులు పడుతున్న సమయంలో పోలీసు శాఖ వారు మరికొంత మంది దాతలు తోడ్పాటు నందించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, వారు ఇచ్చిన తోడ్పాటుతో పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటామని క్రీడాకారులు అన్నారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజువర్మ, మేమున్నాం కమిటీ అధ్యక్షుడు నీలి ప్రకాష్, టిఆర్ఎస్ నాయకులు నక్కినబోయిన శ్రీనివాస్‌యాదవ్, కొటేరు శ్రీనివాసరెడ్డి, లంకరాజు, దొడ్డి తాతారావు, సర్పంచ్ పొడియం మురళీ, ఉపసర్పంచ్ గోసుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

**-ఏజెన్సీ ఆణిముత్యాలను సన్మానించిన ఎమ్మెల్యే పొదెం**

సౌత్ ఏషియన్ టార్గెట్ బాల్ క్రీడల్లో భారత దేశ పతాకాన్ని అగ్రస్థానాన నిలిపిన మన రాష్ట్రానికి చెందిన ఏజెన్సీ ఆణిముత్యాలైన ఇర్పా సంఘమిత్ర, సోడె సాయివినయ్, ఇర్పా అనితలు భద్రాచలం విచ్చేసిన సందర్భంగా వారిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య పూలగుచ్ఛాలతో స్వాగతం పలికి చిన్నారులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈ విద్యార్థులు ఇంత ప్రతిభను సాధించడానికి కారణమైన కోచ్ సోడె వినోద్ మరియు ఫిజికల్ డైరెక్టర్ ఈశ్వర్‌లను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ .. ఏజెన్సీలో ఆదివాసీ బిడ్డలు ఎంతో ప్రతిభను కలిగి ఉన్నారని, వారి నుండి క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడంలో అధికారులు వెనక బడుతున్నారని, వారికి సరైన ప్రోత్సాహకాలు కల్పిస్తూ సరైన శిక్షణ ఇస్తే ప్రపంచ దేశాల్లో ప్రతి క్రీడలోను రాణిస్తారని తెలియజేశారు.

# పోరాట చరిత్ర నేటి తరానికి తెలిపేందుకు వజ్రోత్సవ వేడుకలు

## 2కెలో జడ్జి దీరజ్ కుమార్, సీఐ మురళి

*మధిర, ఆగస్టు 11, ప్రభాతవార్త :*

భారత స్వతంత్ర ఉద్యమ చరిత్రను నేటి తరానికి తెలియచేసేందుకు ప్రభుత్వం స్వతంత్ర భారత వజ్రోతనసవ వేడుకలు నిర్వహిస్తుందని మధిర కోర్టు జడ్జి దీరజ్‌కుమార్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మధిర సీఐ వడ్డెపల్లి మురళి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 2కెరన్‌ను ఆయన ప్రారంభించారు. పట్టణంలోని మార్కెట్ యార్డు నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా వైఎస్ఆర్ జంక్షన్ వరకు సాగింది. పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ దేశభక్తిని చాటేలా జాతీయ పతాకాలను ప్రదర్శిస్తూ ముందుకు



సాగారు. ఈ సందర్బంగా సీఐ మురళితో పాటు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.... ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేసిన కృషిని చరిత్రను ప్రస్తుతించారు. నేటి యువత మన దేశ కీర్తిని ప్రతిష్టను పెంపొందించుతూ దేశ అభివృద్ధికి తమ వంతు మాత్రం నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచ దేశాల సరసన మన దేశం అగ్రభాగాన నిలిచేందుకు మనలోని మేదాశక్తిని మానవ వనరులను దేశం కోసం వినియోగించాల్సిన ఆవశ్యకత యువతపై ఉన్నదని అనాననరు. వజ్రోతనసవాల స్ఫూర్తితో ఈ ఆశయ సాధనలో మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, తహాశీల్దార్ రాంబాబు, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ అంబటి రమాదేవి, సబ్ జైలర్ ప్రభాకర్‌రెడ్డి, ఎఈవో ప్రభాకర్, టౌన్, రూరల్ ఎస్సైలు సతీష్‌కుమార్, నరేష్, వివిధ పాఠశాలలు, సుశీల కళాశాల విద్యార్థులు కలయిక వాకర్స్‌క్లబ్ సిమ్మర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# 3వ లైన్ భూసేకరణకు రైతులతో ఆర్డీవో సమావేశం



## పరిహారంపై రైతుల అసంతృప్తి

*మధిర,ఆగస్టు 11, ప్రభాతవార్త :*

దక్షిణ మధ్య రైల్వే నూతనంగా నిర్మిస్తున్న 3వ లైన్ భూసేకరణలో భాగంగా రైతులతో ఖమ్మం ఆర్డీవో ఎంవి రవీంద్రనాథ్ గురువారం సమావేశం అయ్యారు. స్దానిక ఎంపీడీవో కార్యాలయంలో భూములు కోల్పోనున్న దెందుకూరు రైతులతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన రైతులతో మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైల్వే శాఖ దక్షిన మధ్య రైల్వే పరిధిలోని కాజీపేట నుండి కొండపల్లి వరకు కొత్తగా 3వ లైన్ నిర్మాణాన్ని చేపడుతున్నదని అన్నారు. ఈ 3వ రైల్వే లైన్ భూసేకరణకై దెందుకూరు ప్రాంతంలో నిర్వాసితులుగా గుర్తించిన రైతులతో ప్రతిపాదిత పరిహారం ఎకరానికి రూ. 13.50లక్షలు ఇస్తామని, దీనికి సంబంధించి రైతులను అభిప్రాయాలను కోరారు. దీనిపై స్పందించిన రైతులు ఆవేదనతో మాట్లాడుతూ.... 2గంటలు పండే ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, రూ. 50లక్షలు ఇస్తేనే మా భూములు ఇస్తామని, లేకుంటే ఇచ్చేది లేదని అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. రైతులు వెల్లడించిన అభిప్రాయాలను ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఆర్డీవో పేర్కొన్నారు.

# ఫ్రీడం రన్ ప్రారంభించిన రాములు నాయక్

*వైరా,ఆగస్ట్11,ప్రభాతవార్త:*

75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పోలీస్‌శాఖ, లయన్స్‌క్లబ్ వైరా వారి సహకారంతో ఉదయం 7గంటలకు వైరాలోని ఇండోర్ స్టేడియం నుండి ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ప్రారంభించారు. రెండు కిలోమీటర్లు ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాములునాయక్ మాట్లాడుతూ 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ నెల8వన ప్రారంభించారని, వారి దిశ నిర్దేశం మేరకు ఈ నెల22 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా గురువారం వైరఆ మున్సిపాలిటీ రూరల్, ప్రభుత్వ అధికారుల లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఫ్రీడం రన్ మనలో దేశభక్తిని జాతీయ భావాన్ని పెంపొందించిందని, కులాలకు,



మతాలకు, వర్గాలకు, పార్టీలకతీతంగా జాతీయ భావంతో భారత పౌరులుగా సగర్వంగా ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర పోరాటయోధులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో ప్రగతి పయనం కొనసాగించాలని ప్రతిఇంట జాతీయ జెండా ఎగరవేసి భారత కీర్తిని దశదిశలా చాటాలని కోరారు. వజ్రోత్సవాలు ఒక పండుగలా జరపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి రెహమాన్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మున్సిపాల్ కమీషనర్ వెంకటపతిరాజు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, వైరా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్, సబ్ ఇన్స్‌పెక్టర్ శాఖమూరి వీరప్రసాద్, కౌన్సిలర్ పవిత్రకుమారి, వైరా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్, లయన్స్‌క్లబ్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ కాపఆ మురళీకృష్ణ, లయన్స్‌క్లబ్ నాయకులు చింతోజు నాగేశ్వరరావవు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, లగడపాటి ప్రభాకర్, వుంద్రు శ్యామ్‌బాబు, నూకల వాసు, నాళ్ళ నాగేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, ఎంఈవో వెంకటేశ్వర్లు, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ సోషల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్



*వైరా,ఆగస్ట్11,ప్రభాతవార్త:*

మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ గురువారం వాసవి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో నూతన దంపతులైన కార్తిక్, శ్వేతలను ఆశీర్వదించారు. ద్వారకానగర్ వెల్లి నూతన వధువు శ్రావణిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మాదినేని సునీత ప్రసాద్, ఏలూరి నర్సింహారావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, తోటకూర వీరబాబు యాదవ్, వల్లెపు రము, రంగా వాసవి, సత్యనారాయణ, మడుపల్లి క్రిష్ణ, ముదిగొండ పుల్లయ్య, కారుకొండ బోస్, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమలమ్మకు ఆర్థిక సహాయం

*వైరారూరల్,ఆగస్ట్11,ప్రభాతవార్త:*

భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహించబడుచున్న 75వ



స్వాతంత్ర్య దినోత్సవాల వేడుకగా జరుగుతున్న ఆజాది మహోత్సవాల్లో భాగంగా మండల ప్రాథమికోన్నత పాఠశాల తాటిపూడిలో జరుగుతున్న వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులకు గాను రూ. 2వేలను కమలమ్మ భర్త బండి రంగయ్య, వారి కుమారులు, కుమార్తెలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిశెట్టి నర్సింహారావుకు అందజేశారు. ప్రతి సంవత్సరం వలనే ఈ సంవత్సరం కూడా 7వ తరగతి విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు కూడా అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొడ్డా వరప్రసాద్, మహబూబ్, ఆలి, రూప, విజయకుమారి, గ్రామస్థులు బండి గోపాలకృష్ణ పాల్గొన్నారు.




## విధుల్లోకి చేరిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు



*మధిర, ఆగస్టు 11, ప్రభాతవార్త :*

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లు ప్రభుత్వ ఆదేశాలతో గురువారం విధుల్లోకి చేరారు. ఈ సందర్బంగా మధిరమండలంలోని 18మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుడుముల విజయభాస్కర్‌రెడ్డి సమక్షంలో విధుల్లోకి చేరారు. విధుల్లో చేరిన వారిలో మధిర మండల ఫీల్డ్ అసిస్టెంట్‌లు షేక్ నాగులమీరా, అయిలూరి గోవర్దన్‌రెడ్డి, బాడిస భాస్కర్‌రావు, జాని, అరుణ, కృష్ణవేణి, భారతి, ఇతర గ్రామ పంచాయితీల ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## వసతి గృహం విద్యార్ధులకు నోట్ బుక్స్ పంపిణీ



*మధిర,ఆగస్టు 11, ప్రభాతవార్త :*

పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలోని విద్యార్ధులకు గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, మున్సిపల్ కమీషనర్ రమాదేవి నోట్ బుక్స్ పంపిణీచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..... విద్యార్ధులు పరిశుభ్రంగా ఉండాలని, వారి చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పనికిరాని వస్తువులను ఇతర సామాగ్రిని చెత్త బకెట్‌లో వేయాలని, పరిసర ప్రాంతాలు మాత్రం శుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్ధులు చదువుకోవడంకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని విద్యార్ధులందరూ సద్వినియోగించుకోవాలని కోరారు. అలాగే విద్యార్ధుల నుండి మెనూ ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం శుభ్రంగా ఉందని, విద్యార్ధులు బాగున్నారని, వసతి గృహ సంక్షేమాధికారి శ్రీనివాసరావు, హస్టల్ సిబ్బందిని అభినందించారు.

## ఫ్రీడం 2కె రన్‌లో పాల్గొన్న జర్నలిస్టులు

*వైరా,ఆగస్ట్11,ప్రభాతవార్త:*



వైరాలో గురువారం జరిగిన ఫ్రీడం 2కె రన్ కార్యక్రమంలో వైరాలోని జర్నలిస్టులు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పారుపల్లి కృష్ణారావు మాట్లాడుతఊ 75 సంవత్సరాల తర్వాత స్వతంత్ర సంబరాలు భావితరాలకు ఎంతో నేర్పుతాయని అన్నారు. ఈ కార్యక్రరమంలో మున్సిపాలిటీ కమీషనర్ వెంకటపతిరాజు, డిటి గట్టు రాము, మిరియాల క్రాంతి, సీనియర్ పాత్రికేయులు మేడా సూర్యప్రసాద్, ఏపూరి రాజారావు, పులి క్రిష్ణార్జున్‌రావు, లక్ష్మణాచారి, కంభంపాటి శ్రీనివాసరావు, ఏడునూతల బుచ్చిరామారావు, వెన్నపూస వీరారెడ్డి, ఆది శ్రీకాంత్, అక్కిశెట్టి రవితేజ, విసనపల్లి క్రిష్ణ, రాము, పమ్మి రాజు తదితరులు పాల్గొన్నారు.




# విజయవంతంగా ఫ్రీడం ర్యాలీ

## -పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

పాల్వంచ, ఆగస్టు 11 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణంలో నిర్వహించిన ఫ్రీడం ర్యాలీ విజయవంతం అయింది. ఇందులో భాగంగా గురువారం పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నుంచి ఈ ర్యాలీని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. మున్సిపల్, పోలస్‌శాఖ ప్రత్యేక ధృష్టితో అన్ని విభాగాలను ఏకం చేసి రాజకీయ నాయకులను పట్టణ, ప్రజలను వివిధ ప్రభుత్వ శాఖలను అనుసంధానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేశారు. ముస్లీం సోదరులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, ఆటో యూనియన్ నాయకులు, స్థానిక యువత స్వచ్ఛందంగా ముందుకు కదిలారు. పట్టణమంతా ఫ్రీడం ర్యాలీని చేపట్టారు. ఆ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, ఎస్సై నరేష్, తహసీల్దార్ రంగా ప్రసాద్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

## ఫ్రీడం 2కే రన్ సక్సెస్

చంద్రుగొండ, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా గురువారం ఫ్రీడం టూకే రన్‌ను చంద్రుగొండ మండల కేంద్రంలో నిర్వహించారు. ఎంపీపీ బానోత్ పార్వతి జెండా ఊపి ఈ రన్‌ను ప్రారంభించారు. ఆయనపాలెం క్రాస్‌రోడ్ నుంచి చంద్రుగొండ ప్రధాన సెంటర్ వరకు ఈ రన్ జరిగింది. అక్కడి నుంచి బస్టాండ్ మీదుగా మరలా ప్రధాన కేంద్రానికి చేరుకుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు భారీ ఎత్తున జన సమీకరణ చేశారు. పోలీస్, హెల్త్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు ందరూ స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దారా బాబు, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ నారుకుల్ల సత్యనారాయణ, భోజ్యా నాయక్, చీదెళ్ల పవన్‌కుమార్, సూరా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## హెచ్‌ఆర్‌పీవీఏ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

చుంచుపల్లి, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



పదవీ బాధ్యత అనేది అలంకారప్రాయం కాదని, అదొక ముళ్ల కిరీటం లాంటిదని, సమస్యలకు భయపడి వెనకడుగు వేయవద్దని జమాతే ఇస్లాం హింద్ సభ్యుడు బాసిత్, హెచ్‌ఆర్‌పీవీఏ జిల్లా అధ్యక్షుడు జాన్, మదర్‌థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షుడు యాకయ్యలు అన్నారు. హెచ్‌ఆర్‌టీవీఏ మండల అధ్యక్షుడిగా నియమితులైన ఆరెల్లి శ్రీనివాస్‌ను గురువారం ఘనంగా సన్మానించారు. రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బొట్ల ప్రసాద్, తిరుపాల్, చంద్రమౌళి, మాటూరి మధుబాబు, ద్రాక్ష శ్రీనివాస్, వీరస్వామి, జాన్సన్, జీకే రమేష్, కొమరం రాం, తలగంపల రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## 2కే ఫ్రీడం రన్‌లో పాల్గొన్న ఎంపీవో

చుంచుపల్లి, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పోస్టాఫీస్ సెంటర్ నుంచి మొర్రేడు వాగు వరకు 2కే ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈరన్‌లో చుంచుపల్లి మండలం నుంచి అదిక సంఖ్యలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీవో గుంటి సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, వెంకటేశ్వరకాలనీ సర్పంచ్ రతన్ నాయక్, రామాంజనేయ కాలనీ ఉప సర్పంచ్ దుర్గేష్, వార్డు మెంబర్లు ఖలీల్ అహ్మద్, శ్రీలత, మాజీ వార్డు మెంబర్ శ్రీను, సెక్రటరీ ఇందిర, అరుణ, సూపర్‌వైజర్ షరీఫ్, పిచ్చయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త: ఇ-శ్రీ ఫౌండేసన్, ఐటీసీ-వావ్ ఆధ్వర్యంలో పాతకొత్తగూడెంలోని తెలంగాణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు జరిగాయి. విజేతలకు చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ చేతుల మీదుగా బహుమతులు అందించారు. అనంతరం ఉపాధ్యాయులకు జాతీయ పతాకాలు అందించారు. ఈ కార్యక్రమంలో వావ్ జిల్లా కో ఆర్డినేటర్ రవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## పాతఅంజనాపురంలో పత్తి క్షేత్ర ప్రదర్శన

సుజాతనగర్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



మండలంలోని పాతఅంజనాపురం గ్రామంలో బత్తుల మధు అనే రైతు పత్తి చేనును వ్యవసాయ అధికారులు గురువారం సందర్శించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. రైతు చేలో మొక్క చివరి ఆకులు ముడతలు పడి ఉన్నాయని గమనించి నెల రోజుల క్రితం గట్టుకు కలుపుమందు పిచికారి చేసిప్పుటు థైవాన్ పంపుతో చేయడం వల్ల తుంపుర్లు మొక్కలపై పడ్డాయని, అందువల్లనే ఇవి ముడుచుకున్నట్లు అధికారులు చెప్పారు. రైతులు కలుపుమందులు పిచికారి చేసే సమయంలో అవి పత్తి మొక్కలపై పడకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేవీకే కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, శాస్త్రవేత్తలు శివ, ఏడీఏ లాల్‌చంద్, ఏవో నర్మద, ఏఈవో వినీల, శరత్‌చంద్‌లు పాల్గొన్నారు.

## జీకేవోసీ, జేవీఆర్‌వోసీల్లో సర్దుబాటుకు కృషి

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీకేవోసీలో టీబీజీకేఎస్ గేట్ మీటింగ్‌ను పిట్ సెక్రటరీ చెరిపల్లి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని మాట్లాడుతూ... గతంలో వీకే 7 మూతపడిన, ఇప్పుడు జీకేవోసీ మూత పడిన కానీ కార్మికులందరినీ కొత్తగూడెం ఏరియాలోనే అడ్జస్ట్ చేసే విధంగా చేయడం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవితక్క, అధ్యక్షుడు వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్య, డైరెక్టర్లు, జీఎంల సహకారంతో ఇక్కడే సర్దుబాటు చేయడమైందని అన్నారు. టీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ వల్లనే ఇది సాధ్యమైందని, కార్మికుల ఎన్నో హక్కులను సాధించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి చెరిపల్లి నాగరాజు, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, భీముడు, గౌస్, కుమారస్వామి, విప్లవ్‌రెడ్డి, రాంసింగ్, లింగాల జోసెఫ్, సదానందం, నాగమోహన్ పాల్గొన్నారు.

## ఫ్రీడం రన్‌లో పాల్గొన్న సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్య

కొత్తగూడెం, ఆగస్టు 11 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని పోస్టాఫీస్ సెంటర్ నుంచి నిర్వహించిన ఫ్రీడం రన్‌లో సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్య పాల్గొన్నారు. పోస్టాఫీస్ సెంటర్ నుంచి మొర్రేడు బ్రిడ్జి వరకు ఈకే రన్‌లో ఆయన పాల్గొన్నారు. భారత జాతీయ జెండా దేశానికి గర్వకారణం అని, భారతీయులు అందరూ గౌరవించే పతాకమన్నారు. ఆ నిబద్దతను శ్రద్దాసక్తులతో నిర్వహించడం ప్రత్యేక బాధ్యత అన్నారు. ప్రభుత్వ వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేయడం జరుగుతుందని, అయితే జాతీయ జెండాను ఉపయోగించే సందర్భాల్లో పాటించే పద్దతుల్లో జరిగే పొరాట్లు, తప్పుడు, ఉల్లంఘనలకు సంబంధించిన వార్తలు తరచూగా వస్తుంటాయని, ఒక్కోసారి చట్టప్రకారం శిక్షార్హం కూడా అవుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్‌లు కే.శ్రీనివాస రావు, ధన్పాల్ శ్రీనివాస్, పీఎం వేణుగోపాల్, డీవైపీఎం అశోక్, సీనియర్ పీవోలు బేతిరాజు, సుశీల్‌కుమార్, గట్టు స్వామి, సంతోష్‌కుమార్, రాజేశ్వరరావు, సుందర్‌రాజు, పాస్‌నెట్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గృహ యజమానులకు పట్టాలు మంజూరు చేయాలి

**- బీఎస్పీ ఆధ్వర్యంలో**

**కలెక్టరేట్ ఎదుట నిరసన**

కొత్తగూడెం, ఆగస్టు 11 - (ప్రభాతవార్త): పట్టణంలోని గృహ యజమానులకు పట్టాలు మంజూరు చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. 2014 జూన్ 2 తర్వాత ఇంటి నిర్మాణం, కొనుగోలు చేసినా గృహ యజమానులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. పట్టణ పరిధిలో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారి కోసం తీసుకొచ్చిన జీవో నంబర్ 76 కటాఫ్ తేదీ 2014 జూన్ 2వ తేదీగా నిర్ణయించడం వల్ల అర్హత కలిగిన లబ్ధిదారులు పట్టాలు పొందలేక పోయారని అన్నారు. పట్టాల పంపిణీ ప్రక్రియ సమయంలో స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు 30 వేల మందికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ కనీసం 5 వేల మందికి కూడా పట్టాలు ఇవ్వలేకపోయారని విమర్శించారు. వెంటనే అర్హులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి, చెనిగరపు నిరంజన్‌కుమార్, మాలోత్ వీరు నాయక్, శారద, అనసూర్య, శాంతిదేవిలు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీఎస్పీ నాయకులు




# గుండెపుడిలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

**- బోనమెత్తిన మహిళలు**

జూలూరుపాడు, ఆగస్టు 11 - (ప్రభాతవార్త):



మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో గురువారం నాభిశిల, గ్రామ దేవతలను ప్రతిష్టించి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాభిశిల గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ప్రదర్శనగా ఆలయానికి చేరుకొని గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, పాడిపంటలు సల్లంగా పండాలని వేడుకున్నారు. సర్పంచ్ నరసింహారావుతో పాటు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇంటింటికీ మువ్వన్నెల జెండా పంపిణీ

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 11 - (ప్రభాతవార్త):


జెండాలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ జమలయ్య

మున్సిపాలిటీ పరిధిలోని పంజాబ్‌గడ్డ ఎనిమిదో వార్డులో భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు త్రివర్ణ పతాకాన్ని వార్డులోని ప్రతీ ఇంటికి పంపిణీ చేస్తున్నట్లు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య తెలిపారు. ఇంటింటికీ తిరుగుతూ జాతీయ జెండాలతో పాటు కర్రలను అందించారు. మాజీ కౌన్సిలర్ మోహన్‌రావు, ఆర్‌పీ, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# 14న బీఎంఎస్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

కొత్తగూడెం, ఆగస్టు 11 - (ప్రభాతవార్త):



ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ నెల 14వ తేదీన సాయంత్రం 4 గంటలకు జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని బీఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ పి.మాధవ్‌నాయక్ పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని బీఎంఎస్ కార్యాలయం నుంచి ప్రారంభమై ఎండీ టైప్ క్వార్టర్స్, మెయిన్ హాస్పిటల్, హెడ్డాఫీస్, ఎంసీ టైప్ క్వార్టర్స్, రామవరం 14 నంబర్, బర్మాక్యాంప్ నుంచి బాబుక్యాంప్ రామాలయం, జీవీ మాల్, పోస్టాఫీస్, సూపర్‌బజార్ రైల్వే స్టేషన్, పెద్దబజార్, గణేష్ టెంపుల్ నుంచి లక్ష్మీదేవిపల్లి, బస్టాండ్ నుంచి రైటర్‌బస్తీ, ఎంబీ టైప్ క్వార్టర్స్, ఎల్ఐసీ కార్యాలయం, కేసీవోఏ క్లబ్‌కు సాయంత్రం 5 గంటలకు చేరుకోవాలన్నారు. అనంతరం ప్రత్యేక సమావేశం ఉంటుందని, వక్తలు పాల్గొని మాట్లాడతారని,సింగరేణీయులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఐదుగురు మట్కా బుకర్లను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్

**- రూ.13,800 నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం**

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 11 - (ప్రభాతవార్త):



విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. కొత్తగూడెం టాస్క్‌ఫోర్స్ ఎస్సై వంశీకృష్ణ, సిబ్బంది జగన్, వెంకట్, సాయిలుతో కలిసి దాడులు నిర్వహించగా ఐదుగురు వ్యక్తులను పట్టుకున్నారు. కూలీలైన్‌కు చెందిన గుగులోత్ రాజ్‌కుమార్, బూడిదగడ్డకు చెందిన మహ్మద్ సమద్, కూలీలైన్‌కు చెందిన ముత్యాల కనకరాజు, దుండి సతీష్, మేదరబస్తీకి చెందిన రాచర్ల రాజులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.13,800 నగదును స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఇలాంటి వ్యసనాలకు పాల్పడితే ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# ఫుడ్‌పాయిజన్‌పై ఫిర్యాదు చేసిన తండ్రి

సుజాతనగర్, ఆగస్టు 11 - (ప్రభాతవార్త):



మండల పరిధిలోని నాయకులగూడెం గ్రామానికి చెందిన చల్లా నాగేశ్వరరావు తన ఇద్దరు కుమార్తెలు చల్లా అఖిల (9వ తరగతి), లక్ష్మీభవాని (7వ తరగతి) చదువుతున్నారు. వీరు సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. అయితే తమ పిల్లలకు రోజూ ఇంటి వద్ద నుంచే మధ్యాహ్న భోజనం బాక్స్‌లు కట్టి పంపిస్తున్నామని, కానీ గత నెల 4వ తేదీన మధ్యాహ్నం లంచ్ సమయంలో బాక్సు తీసి చూడగా ఒక రకమైన దుర్వాసన రావడంతో పూర్తిగా అన్నం తినలేక పడేశారని, ఆ సమయంలో తమ ఇద్దరు పిల్లలు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. వీరిని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం చేయించామని చెప్పారు. అయితే తమ రెండోకుమార్తె లక్ష్మీభవాని ఇంటి వద్ద నుంచే లంచ్‌బాక్స్ తీసుకెళ్లి తింటుందని, మరలా తన లంచ్‌బాక్సులో ఉన్న భోజనం పాడైపోయిందని, పాడైన భోజనం తినడం వల్ల తన కుమార్తెకు మరలా అస్వస్థత కావడంతో రామవరం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం చేయించామని తండ్రి చెప్పారు. అయితే ఇలా నెల రోజుల నుంచి తమ పిల్లల లంచ్ బాక్సులు కలుషితమవుతున్నాయని, తాము ఇంటి వద్ద తినే ఆహారాన్నే తమ పిల్లలకు పంపిస్తున్నామని, అయినా పాఠశాలలోనే ఏదో జరిగి ఉంటుందని, మా ఇంట్లో ఉన్న భోజనం పాడు కావడం లేదని, ఈ విషయంపై పూర్తి విచారణ జరిపించాలని సుజాతనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



# పాల్వంచలో ఘనంగా పోస్టర్ ఆవిష్కరణ

పాల్వంచ, ఆగస్టు 11 - (ప్రభాతవార్త):



పాల్వంచ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఈ నెల 14వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం వాల్ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 14వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీయూఎఫ్ రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరగనుంది. రపభుత్వం వెంటనే ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారుల సంక్షేమ డిక్లరేషన్ ప్రకటించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యమకారుల కుటుంబాలకు 20 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు మసూద్ ఆలీ ఖాన్, రషీద్, బుడగం నాగేశ్వర రావు, చీకటి కార్తీక్, సింధు తపస్వీ, నభీ సాహెబ్, బరగడి దేవదానం, ముద్దం గుల శ్రీను, శ్రీపాద సత్యనారాయణ, హుస్సేన్, పాల్గొన్నారు.

# మాల అమరవీరులకు ఘన నివాళి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 11 - (ప్రభాతవార్త):

మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ ఆధ్వర్యంలో మాల అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం రాజ్యాంగం హక్కుల పరిరక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన అంబేద్కర్ వారసులు మాల అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. బీఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నక్కా సృజన, సత్తమ్మ, భవాని, రాజేష్, గద్దం వెంకటేశ్వర్లు, సిరా చిరంజీవి, మెరుగు చింటూ, మద్దెల శ్రీను, దామర్ల మహేష్, వినయ్, దాము, పోస్టాఫీస్ కిరణ్‌లు పాల్గొన్నారు.




# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- మృతుడి కుటుంబానికి రూ.5 లక్షలు బీమా సౌకర్యం కల్పించాలి**

పాల్వంచ క్రైం, ఆగస్టు 11 - (ప్రభాతవార్త):



హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా కోరారు. హమాలీ కార్మికులు ఓదేలు (40) బుధవారం స్థానిక ఇందిరానగర్ కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని మార్చురీలో ఉన్న ఓదేలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట సీపీఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, నరహరి, నాగేశ్వరరావు, జ్యోతుల రమేష్‌లు ఉన్నారు.

# దళితబంధు యూనిట్లు నిర్వహణలో లబ్దిదారులు ఆదర్శంగా ఉండాలి

## - ఎస్సీ అభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయ్‌కుమార్




**కొత్తగూడెం, ఆగస్టు 11 - ప్రభాతవార్త:** దళితబంధు ద్వారా ఏర్పాటు చేసుకున్న యూనిట్లు నిర్వహణలో లబ్దిదారులు ఆదర్శంగా ఉండాలని ఎస్సీ అభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయ్‌కుమార్ అన్నారు. గురువారం డీఆర్‌డీవో సమావేశ మందిరంలో దళితబంధు పథకం ద్వారా కోళ్లు, గొర్రెలు, మేకలే, గేదెలు, చేపల పెంపకం యూనిట్లు ఎంపిక చేసుకున్న లబ్దిదారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. చేపల పెంపకం యూనిట్లు ఎంపిక చేసుకున్న లబ్దిదారులకు కామారెడిన డజిల్లాలో ఏర్పాటు చూసిన యూనిట్లు పరిశీలనకు అవగాహన టూర్‌కు తీసుకెళ్లాలని అన్నారు. కోళ్ల పెంపకం యూనిట్ల లబ్దిదారుకుల స్నేహా హేచరీస్‌ట టైఅప్ చేయనున్నామని, పేదరికంలో ఉన్న దళితులు వ్యాపార వేత్తలుగా ఎదగాలని ప్రభుత్వం ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... జిల్లాలో వ్యాపారులు నిర్వహణలో మంచి వనరులున్నాయని, మంచి ఆదాయం సమకూరే వ్యవసాయ అనుబంధ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దళితబంధు పథకానికి ఎంపికైన లబ్దిదారులు యూనిట్లు ఎంపికలో ఇన్నోవేటీవ్‌గా ఆలోచన చేయాలని చెప్పారు. అందరూ ఒకేరకమైన యూనిట్లు ఏర్పాటు చేస్తే నిర్వహణ కష్టమవుతుందని, తద్వారా పథక లక్ష్యం నెరవేరదని అన్నారు. అంతకుముందు దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు, సెర్ప్, పశు సంవర్ధక శాఖ అధికారులు యూనిట్లు, ఎంపిక, నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళితబంధు రాష్ట్ర అడ్వైజర్ లక్ష్మారెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ ముత్యం, నియోజకవర్గం ప్రత్యేక అధికారులు మధుసూధన్‌రాజు, భీమ్లా, మరియన్న, వెంకటేశ్వర్లు, సీతారాం, రాంప్రసాద్, పశుసంవర్ధక శాఖ డీడీ డాక్టర్ పురంధర్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# ప్రభుత్వవిప్ రేగాకు రాఖీకట్టిన టీఆర్ఎస్‌పార్టీ మహిళలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు11:**



రాఖీ పండుగను పురస్కరించుకొని మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల టీఆర్ఎస్‌పార్టీ మహిళలు గురువారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు రాఖీ కట్టారు. ఈసందర్భంగా ప్రభుత్వవిప్ రేగా మాట్లాడుతూ.. అక్కా తమ్ముళ్లు, అన్నాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ పండుగ అని అన్నారు. ఈ అనుబంధం అప్యాయతల పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ప్రజలకు రాఖీపౌర్ణమి సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళల అభ్యున్నతికోసం పెద్దపీట

## - టీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్, ఐటీ, పురపాలకశాఖా మంత్రి కేటీఆర్

## - మహిళా లబ్దిదారులతో వీడియోకాన్ఫిరెన్స్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు11:**



దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మహిళా అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి సంక్షమ పథకాలు అమలుచేస్తున్నారని, మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలకశాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆయన గురువారం హైదరాబాద్ ప్రగతిభవన్ నుంచి వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో పాటు ప్రజాప్రతినిధులు, మహిళా లబ్ధిదారులతో ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళా సంక్షేమ, అభివృద్ధి పథకాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్ రేగాతోపాటు మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మహిళా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఫ్రీడం రన్ విజయవంతం

**సుజాతనగర్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన సుజాతనగర్‌లోనిర్వహించిన ఫ్రీడం రన్ విజయవంతం అయింది. నాయకులగూడెం విశ్వశాంతి స్కూల్ నుంచి ధన్వంతరి కళాశాల వరకు 2కే ఫ్రీడం రన్‌ను నిర్వహించారు. కళాశాల, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సుమారు 1500 మంది పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరూ జాతీయ జెండాలు పట్టి ఫ్రీడం రన్ టీషర్ట్ ధరించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రమాకాంత్, ఎస్సై తిరుపతి, తహసీల్దార్ సునీల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, ఎంపీపీ విజయలక్ష్మీ, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ వీరయ్య, ఎంపీటీసీలు మానస, శోభారాణిలు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌పార్టీలో చేరికలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు11:**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో గురువారం బూర్గంపాడు జడ్పీటీసీ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర జనసమితి మాజీ ఇన్‌చార్జి బిట్ర సాయిబాబాతో పాటు మరికొంతమంది టీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ప్రభుత్వవిప్ రేగా కాంతారావు గులాబీకండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, శ్రామికశక్తి యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, అశ్వాపురం మండలం నెల్లిపాక ఎంపీటీసీ గాదే విజయ, పినపాక నియోజకవర్గ టీఆర్ఎస్‌పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచంద్రరావు, సారపాక టౌన్ టీఆర్ఎస్‌పార్టీ యూత్ ప్రెసిడెంట్ సోము చైతన్యరెడ్డి, ఐటీసీ యూనియన్ నాయకులు గద్దల నాగేశ్వరరావు, రామిరెడ్డి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు11:** మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన పాయం శ్రీను అనే ఆటోడ్రైవర్ కుమార్తె పాయం ప్రమీలకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.54,500 విలువగల చెక్కును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారిల చేతులమీదుగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, ఎంపీటీసీ గుడిపుడి కోటేశ్వరరావు, సర్పంచ్ ఏనిక ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు జావిద్‌పాషా, పాకాల రమాదేవి, డి.రమ, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు విశ్వహిత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



వరద బాధిత మహిళలులకు విశ్వహితసేవ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో విశ్వహిదూ పరిషత్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అర్చక పురోహిత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు దుర్గా వాహిని జిల్లా సంయోజక సిహెచ్.కళ్యాణి, బూర్గంపహాడ్ ప్రఖండ దుర్గా వాహిని సంయోజక ఈదలపరపు పుష్పలత, బూర్గంపహాడ్ ప్రఖండ అధ్యక్షులు కొండపునేని రామారావు వారి సహకారంతో చీరలు పంపిణీ గురువారం చేశారు. ఇటీవల గోదావరి వరదలకు తీవ్ర నష్టపోయిన బూర్గంపాడు మండలం పాత సారపాక పలువురు వరద వల్ల తీవ్రంగా నష్టపోయరు. తమ వంతు సహాయ సహాయాలు అందించడానికి ముందుకు 400 మంది మహిళలకు చీరలు అందజేశారు. తమ వంతు సహాకారం అందిచడానికి విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ముందుకు వచ్చారు.

# జూలూరుపాడులో ఘనంగా 2కే ఫ్రీడం రన్

**జూలూరుపాడు, ఆగస్టు 11 - ప్రభాతవార్త:**



స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం 2కే ఫ్రీడం రన్‌ను నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ 2కే రన్‌లో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. ఎంపీపీ లావుడ్యా సోనీ పాల్గొఇ జెండాఊపి రన్‌ను ప్రారంభించారు. సాయిబాబా మందిరం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఈ రన్ జరిగింది. ఎంపీడీవో తాళ్లూరి రవి, తహసీల్దార్ లూదర్ విల్సన్, సీఐ వసంతకుమార్, ఎంపీవో దండ్యాల రామారావు, ఎఫ్ఆర్‌వో ప్రసాదరావు, వైద్యాధికారి శ్రీధర్, ఎంఈవో వెంకట్, ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్‌కుమార్, సర్పంచ్‌లు గలిగ సావిత్రి, గుండెపిన్ని విజయ, లకావత్ భారతి, బానోత్ నరిసంహారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రామాలయంలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా గురువారం భద్రాద్రి రామయ్య సన్నిధిలో జాతీయ జెండాతో ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి చిత్రపటంతో జాతీయ జెండాతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు వేద పండితులు అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.




## త్రివేణి స్కూల్‌లో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 11 ప్రభాతవార్త



అన్నా చెల్లెళ్ళ అనుబంధాలకు, ఆత్మీయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఆ వేడుకలను ఘనంగా నిర్వహించామని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ వీరేంద్రచౌదరి తెలిపారు. త్రివేణి పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి ఒకరి కొకరు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ళ ప్రేమే కొండంత నిధిగా అన్నయ్య అనురాగమే పెన్నిధిగా తోబుట్టువులు రక్త సంబంధాలను పెనవేసుకుంటూ జరుపుకునే పండుగ అని రాఖీపండుగ విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్య క్రమంలో కృష్ణవేణి, త్రివేణి పాఠశాలల అధిపతి వై.వెంకటేశ్వరరావు, సి.ఆర్.ఒ.మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, అకడమిక్ ఇంఛార్జి ముస్తఫా, క్యాంపస్ ఇంఛార్జి ఛార్లెస్, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తుమ్మ హనుమంతరావుకు ఘన నివాళి

కార్పొరేషన్ ఆగస్టు 11 ప్రభాతవార్త



ఆర్టీఐ క్యాంపియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ హనుమంతరావు ఇటీవల మృతిచెందారు. ఆయన దశదినకర్మలు గురువారం జరుగుతున్న సందర్భంగా బి.ఆర్.అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్‌లు తుమ్మ హనుమంతరావుకు ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలియాజేశారు.

## 39వ డివిజన్‌లో ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ

కార్పొరేషన్ ఆగస్టు 11 ప్రభాతవార్త



ఖమ్మం నగరంలోని 39వ డివిజన్‌లో భారతీ జనతా పార్టీ ఓబీసీ నాయకులు ఊరు కొండ ఖాదర్‌బాబు ఆధ్వర్యంలో గురువారం మేదరి బజార్, బోనకల్‌రోడ్డు నందు ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి మాట్లాడుతూ జాతీయ సమైఖ్యత, దేశభక్తికి త్రివర్ణపతాకం ప్రతిరూపమని పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి మారి వీరభద్రప్రసాద్, నగర అధ్యక్షులు పిల్లలమర్రి వెంకటనారాయణ, నగర ప్రధాన కార్యదర్శి గడీల నరేష్, నాయకులు బండారు శ్రీనివాసరావు, బెండడి శ్రీనివాస్, పాలెపు రాము, కటారి కొండలరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# శేషుకుమార్ జీవితం స్ఫూర్తిదాయకం

## శేషుకుమార్ సంస్మరణ సభలో వక్తలు

ఖమ్మం విద్యావిభాగం ఆగస్టు 11 ప్రభాతవార్త




సూరపనేని శేషుకుమార్ జీవితం స్ఫూర్తిదాయకం అని ఆయన మరణం విద్యా వ్యవస్థకు తీరని లోటని గురువారం బల్లేపల్లి నిర్మల స్కూల్‌లో జరిగిన శేషుకుమార్ సంస్మరణ సభలో వక్తలు పేర్కొన్నారు. ఫెమా కన్వీనర్ ముప్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత శేషుకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యావ్యవస్థను పటిష్టపరిచేందుకు శేషుకుమార్ నిరంతరం కృషి చేశారని, ఆయన చూపిన మార్గం రేపటి తరానికి మార్గదర్శకమని శేషుకుమార్ సేవలను కొనియాడారు. వీరితో పాటు తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, సిపిఐ నాయకులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ(ఎం.ఎల్) నాయకులు పోటు రంగారావు, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, పోట్ల నాగేశ్వరరావు, సుదర్శన్‌రావు, భాగం హేమంతరావు, టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, మల్లు నందిని, అలాగే ప్రైవేటు పాఠశాలల రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి రమణారావు, అలాగే ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షులు బొగ్గరపు రామచంద్రరావు, టిపిజె ఎం.ఎ.రాష్ట్ర నాయకులు వీరారెడ్డి, శేషగిరి, ప్రభాకర్‌రెడ్డి, హార్వెస్ట్ రవి మారుతి, న్యూవిజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రసాద్, సాంబశివరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమస్యలను గాలికొదిలేసిన కార్పొరేటర్లు

కార్పొరేషన్ ఆగస్టు 11 ప్రభాతవార్త



ప్రజా సమస్యలను గాలికొదిలేసి కొద్దిమంది అధికార కార్పొరేటర్లు చోద్యం చూస్తున్నారు అని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వై.విక్రమ్ విమర్శించారు. గురువారం టూటౌన్ ప్రాంతంలోని పలు రోడ్లను పరిశీలన చేశారు. సరిత క్లినిక్ సెంటర్ నుండి బస్‌డిపో రోడ్డుకు వెళ్లే రహదారి(ఈసేవా రహదారి)ని, పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్ మాట్లాడుతూ చిన్న చిన్న ప్రజాసమస్యలు కూడా పరిష్కారం చేయలేని బిజీలో టీఆర్ఎస్ కార్పొరేటర్లు ఉన్నారన్నారు. వారు ప్రజా సమస్యలు గాలికొదిలేసి వ్యాపారంలో మునిగితేలుతున్నారని ఆరోపించారు. నగరంలో పలు చోట్ల రహదారులపై గుంటలు పడి ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు కానీ స్పందించటం లేదని విమర్శించారు. బస్సు డిపో రోడ్డు, ఎన్ఎస్‌టి రోడ్డు, బైపాస్‌రోడ్డు తదితర ముఖ్యమైన రహదారులకు కనీస మరమ్మతులు చేయడం లేదని విమర్శించారు. సంవత్సరాల తరబడి రోడ్డుకు అడ్డంగా ఉన్న కల్వర్టులను కూడా నిర్మించటం లేదని ఆరోపించారు. సరితాక్లినిక్ సెంటర్ నుండి బస్‌డిపో రోడ్డుకు వెళ్లే రహదారిలో కల్వర్టు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిసినా అధకారులు, కార్పొరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వై.విక్రమ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూటౌన్ సెక్రటరీ బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, గౌస్, భూక్యా ఉపేంద్ర, ఎస్.కె.హుస్సేన్, సి.హెచ్.భద్రం, కె.వెంకన్న, నాగరాజు, సాంబశివరెడ్డి, పి.వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్‌లో ప్రతిభ చూపిన సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 11 ప్రభాతవార్త

ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన పరీక్షల్లో సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని పాఠశాల డైరెక్టర్లు ఆర్.వి.నాగేంద్రకుమార్, నీలిమ తెలిపారు. ఈ పోటీల్లో అనేక మంది విద్యార్థులు పాల్గొనగా సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు స్టేట్ టాపర్‌గా నిలిచి రూ.500ల స్కాలర్‌షిప్, ఎక్స్‌లెన్స్ మోడల్ అవార్డు సాధించారన్నారు. గణిత విభాగంలో శోషిణి ఎక్స్‌లెన్స్ మోడల్ అవార్డు, సూర్య గణిత విభాగంలో ఫైనల్ రౌండ్‌లో స్టేట్ టాపర్‌గా నిలిచారని తెలిపారు. సర్వజ్ఞ పాఠశాల తమ విద్యార్థులని చదువుతో పాటు అన్ని రంగాల్లో విజయాలను సాధించేలా శిక్షణ ఇస్తుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు తమ ఆశయాలకు అనుగుణంగా ఎదిగేలా వారిని తీర్చిదిద్దుతుందన్నారు. విద్యార్థుల ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ కోసం పాఠ్యపుస్తకాలకు ప్రాధాన్యత ఇస్తూనే సహపాఠ్య, పాఠేతర అంశాలకు సైతం ప్రత్యేక శ్రద్ధతో అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ కె.మానస, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు అభినందించారు.




## పల్లె దవాఖానాలలో అన్ని ఆరోగ్యసేవలు అమలు చేయాలి

### జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మాలతి

ఖమ్మంవైద్యవిభాగం ఆగస్టు 11 ప్రభాతవార్త

అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు పల్లె దవాఖానాలలో అమలు చేసి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా బాధ్యతతో వైద్యాధికారులు పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మాలతి అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పల్లె దవాఖానా వైద్యాధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం జిల్లాలో 107 సబ్‌సెంటర్లను పల్లె దవాఖానాలుగా మార్చి వాటిల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చేసే ఆరోగ్య సేవా కార్యక్రమాలను అమలు చేసే విధంగా ఏర్పాటు చేసిందని, వైద్యులు బాధ్యతగా పనిచేసి మంచిపేరు తేవాలని ఆమె తెలిపారు. ముఖ్యంగా మాతా శిశు సంక్షేమం, సీజనల్ వ్యాధులను అరికట్టడం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, సంక్రమణ, అసంక్రమణ వ్యాధుల గుర్తింపు, పరీక్షలు, చికిత్సలు అందేలా కృషి చేయాలని, క్షయవ్యాధి నియంత్రణ, కుష్టువ్యాధి నివారణ, కోవిడ్ ప్రికాషన్ డోసులు ముఖ్యంగా మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా లాంటి కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమాలు అమలు పరిచి ప్రజలను వ్యాధుల నుండి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఒ (ఎంఈహెచ్) డాక్టర్ సైదులు, పిఒ డిటిటి డాక్టర్ మోత్సా, డిటిసిడి డాక్టర్ సుబ్బారావు, పి.ఒ. (ఏ.ఎల్)లు డాక్టర్ ప్రవీణ, డాక్టర్ ప్రమీల, టి.హబ్ ఇంఛార్జి డాక్టర్ రంజిత్, డిఎంహెచ్ఒ సంధ్య, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## వీఆర్‌ఏలకు ఉద్యోగభద్రత కల్పించాలి

### -గ్రామ సర్పంచ్‌లు,ఉపాధ్యాయ సంఘాల సంఘీభావం

*మణుగురు రూరల్ ప్రభాతవార్త :*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు తహాశీల్ధార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏ జెఏసి ఆధ్వర్యంలో తలపెట్టిన నిరవధిక సమ్మె 18వ రోజుకు చేరింది. ఇప్పటికే వివిధ పార్టీ నాయకులు వెళ్లి మద్దతు తెలుపుతున్నారు. గురువారం మణుగూరు మండలం రామానుజవరం సర్పంచ్ బాడిశ సతీష్,సమితి సింగారం సర్పంచ్ బచ్చలభారతి,పగిడేరు కుంజా సావిత్రి,అలాగే మండల ఉపాధ్యాయ సంఘాలు,సమితి సింగారం పంచాయితీ సిబ్బంది వీఆర్‌ఏలు చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వీఆర్‌ఏ పే స్కెల్, 55 సంవత్సరాలు పూర్తయిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు, ప్రమోషన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సాలయ్య, అనిల్, భాగ్యలక్ష్మీ, వెంకటేశ్వర్లు,స్వప్న,ప్రశాంత్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌లెంట్ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు

*మణుగురు రూరల్ ప్రభాతవార్త :*



మణుగూరు పట్టణలోని స్థానిక ఎక్స్‌లెంట్ పాఠశాలలో ముందుస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అన్నా చెల్లల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను నిర్వహించుకుంటాం.. ఎక్స్‌లెంట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థినీ, విద్యార్థులకు,చిన్నారులకు ప్రత్యేకమైన రాఖీలను ఏర్పాటు చేసి పండుగ వాతావరణంలో రాఖీ పౌర్ణమి వేడుకలు సందడిగా నిర్వహించారు.

## ఉత్సాహంగా సాగిన ఫ్రీడమ్ రన్

*కరకగూడెం,ప్రభాతవార్త:*

75ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని..మండలంలో వజ్రోత్సవాలు అట్టహాసంగా సాగాయి.ఈ నెల 8న ప్రారంభమైన ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 10 రోజుల పాటు రోజుకో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది.స్వాతంత్ర్య సమరయేధులను స్మరించుకుంటూ స్వరాజ్య స్ఫూర్తిని నేటి తరాలకు చాటి చెప్పేలా సాగుతున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఫ్రీడమ్‌రన్ ఉత్సాహంగా సాగింది.ప్రజా ప్రతినిధులు,అధికారలు,విద్యార్థులు ఈ పరుగులో పాల్గొని జాతీయతా భావాన్ని చాటి చెప్పారు.ఫ్రీడమ్ రన్ రాష్ట్రంలో కొనసాగుతున్న స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా చేపట్టిన ఫ్రీడమ్ రన్ కరకగూడెం మండలంలో ఉత్సాహంగా సాగింది.కరకగూడెం ఏంపీడీవో కార్యాలయం నుంచి చేపట్టిన 3 కే రన్‌ను స్థానిక ఎంపీపీ రేగా కాళిక, తహాశీల్దార్ ఉషాశారద,జెండా ఊపి ప్రారంభించారు. ఈ పరుగులో స్థానిక ప్రజా ప్రతినిధులు,పోలీసులు,వ్యాపారస్తులు,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అత్యంత ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు11:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూల్ విద్యార్థులు గురువారం అత్యంత ఘనంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్ ఆధ్వర్యంలో 100అడుగుల జాతీయజెండాతో విద్యార్థులు, ఉద్యోగులు, యూనియన్ల ప్రతినిధులు పాల్గొని పీవీకాలనీ ఎంసీ క్వార్టర్స్ నుంచి స్పెషల్‌డీ క్వార్టర్స్, డీ క్వార్టర్స్ నుంచి టీ-2 క్వార్టర్స్ మీదుగా కమ్యూనిటీహాలు, ఏరియా ఆస్పత్రి నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. తొలుత ఈ ర్యాలీని ఏరియా జీఎం జక్కం రమేష్ జెండాఊపి ప్రారంభించారు. ఈ నెల 13 నుంచి 15వరకు జాయతీ జెండాల ఆవిష్కరణ చేయాలని, నియమనిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ నెల 12న సింగరేణి ఆస్పత్రి నందు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నందున అధికసంఖ్యలో సింగరేణి ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, హెచ్‌ఎం స్వరూపారాణి, టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.ప్రభాకర్‌రావు, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు వీరభద్రయ్య పాల్గొన్నారు.

## పాతాళగంగ పైపైకి

### ఉబికి వస్తున్న భూగర్భ జలాలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరెంటు లేకుండానే,మోటారు వేకుండానే బోరు బావిలో పుండి నీరు వరదలా పైకి ఉబికివస్తోంది.ఈ ఆసక్తికర దృశ్యం భాద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రేగాళ్ల గ్రామంలో వెలుగులోకి వచ్చింది గత కొంత కాలం క్రితం రేగళ్ల గ్రామానికి చెందిన కొమరం రాజేష్,పంటపొలాల్లో సింగరేణి సంస్త ఆద్వర్యంలో బొగ్గు నిక్షేపాల అన్వేషణ భాగంగా 1000 మీటర్లలోతు బోరుబావిని మిషన్‌ద్వారా తవ్వారు.అందులోంచి అకస్మత్తుగా నీరు ఉబికి రాడాన్ని గమనించిన అధికారలు.అక్కడ వదిలేసి మరోచోట పాయం నర్సయ్య పంటపొలంలో ప్రయత్నించారు.అక్కడ కూడ ఇదే పరిస్థి ఎదురైంది.పొలం యజమనులు వాటికి కేసింగ్ బిగించుకుని నీటిని పంట పొలాలకు వాడుకుంటున్నారు.ఎక్కువైన నీటిని వాగులోకి వదిలేస్నున్నారు ఈ దృశ్యాన్ని చూడటానికి ప్రజలు క్యూకడుతున్నారు. ఏదేమైనా సంబంది రైతులు మాత్రం ఆనందం వెక్తం చేస్తున్నారు.

## ప్రమాద బాధితుడికి గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ ఆర్ధికసాయం

*అశ్వాపురం,ఆగష్టు11,ప్రభాతవార్త.*



గత సంవత్సరం డిసెంబర్ మాసంలో జరిగిన రోడ్డుప్రమాదంలో గొల్లగూడెం గ్రామానికి చెందిన ఎం నాగరాజు కుడి కాలుకు గాయం కావడంతో శస్త్రచికిత్స నిర్వహించారు. అదే కాలు ఇన్ఫెక్షన్‌కు గురికావడంతో రెండవసారి శస్త్రచికిత్స నిర్వహించాలని వైద్యులు తెలియజేయడంతో,ఆర్థిక స్థోమత లేని కుటుంబసభ్యులు గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆశ్రయించగా,స్పందించిన ఫౌండేషన్‌సభ్యులు గురువారం బాధితుడి తల్లికి 15వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో కె సోమయ్య,ఇ నారాయణరాజు వున్నారు.

## దళితుల అభివృద్దే కేసీఆర్ లక్ష్యం

*అశ్వాపురం,ఆగష్టు11,ప్రభాతవార్త.*

దళితుల అభివృద్దే లక్ష్యంగా కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. గురువారం ఆయన దళితబంధు పథకం ద్వారా మంజూరైన యూనిట్‌లను మల్లెలమడుగుకు చెందిన కేసుపాక చంద్రశేఖర్,ఈసంపల్లి పున్నారావుకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధును సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా రేగాను దళితులు ఘనంగా సన్మానించారు. మల్లెలమడుగు ,మొండికుంట సర్పంచులు కోడి కృష్ణవేణి,మర్రి మల్లారెడ్డి,టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్,పార్టీ సీనియర్ నాయకులు జాలె రామకృష్ణ,కొల్లు మల్లారెడ్డి, మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,మొగిళ్ళ వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్ రన్‌కు విశేష స్పందన

*అశ్వాపురం,ఆగష్టు11,ప్రభాతవార్త.*



ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ మరియు రెవెన్యూశాఖల ఆధ్వర్యంలో గురువారం ఉదయం 6.30గంటలకు గౌతమీనగర్ కాలనీ నుండి గోపాలపురం వరకు జాతీయ ఐక్యతను చాటేందుకు నిర్వహించిన ఫ్రీడమ్ రన్‌కు ప్రజలనుండి విశేషస్పందన లభించింది.ఫ్రీడమ్ రన్‌ను సీఐ చెన్నూరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఎంపీపీ ముత్తినేని సుజాత,అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,చింతిర్యాలకాలనీ ఉపసర్పంచ్ వెన్నా అశోక్‌కుమార్,మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కు ఖదీర్, దోసపాటి చారిటబుల ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు,లయన్స్‌క్లబ్ సభ్యులు గాదె కేశవరెడ్డి,సుంకరి సురేందర్,రత్నాకర్,శ్రీనివాస్,జీఎస్ రావు, రవి కుమార్, తహాశీల్దార్ వి సురేష్‌కుమార్,మండల వైద్యాధికారి మణికంఠరెడ్డి, ప్రభుత్వ జూనియర కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్, ఎస్సైలు సముద్రాల జితేందర్, నాగుల్‌మీరా, యువకులు, విద్యార్దులు, అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయపతాకాన్ని చేతబూని స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మున్నూరుకాపు సంఘం ఆర్ధికసాయం

*అశ్వాపురం,ఆగష్టు11,ప్రభాతవార్త.*

మల్లెలమడుగు గ్రామానికిచెందిన తోట ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.అతని మరణవార్త తెలుసుకున్న మండల మున్నూరుకాపు సంఘంసభ్యులు గురువారం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి,



వారికి 10116వేల రూపాయల ఆర్ధికసాయం అందజేశారు.ఆర్ధికసాయం అందజేసినవారిలో సంఘం అధ్యక్షులు కమటం వెంకటేశ్వరరావు,ఆసా శ్రీనివాసరావు, ఊసా అనిల్,సుంకరి సురేందర్,కమటం శంకర్,ఆవుల రవి, కమటం సురేష్,మానాది మల్లయ్య,రాగం మల్లయ్య,మానాది వెంకన్న,సైదులు, బచ్చు వెంకటరమణ,జెట్టి భద్రయ్య,తులసి వెంకటరమణ,కమటం సైదులు, పుప్పాల వెంకటేశ్వర్లు,తోట వెంకన్న,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాఖీతో పట్టణంలో సందడి వాతావరణం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** అన్న చెల్లెల్లు ఎంతో అపురూపంగా జరుపుకునే రాఖీ పౌర్ణమి పర్వదినంతో ఇల్లెందు పట్టణమంతా సందడి వాతావరణం నెలకొంది. రాఖీ పౌర్ణమి అనగానే పట్టణంలోని ప్రధాన కూడల్లతో పాటు పలు దుఖాణాలు ప్రత్యేక డెకరేషన్లను ఏర్పాటు చేసి రాఖీలను విక్రయించడం ప్రతి ఏడాది ఆనవాయితీగా వస్తుంది. గతంలో కేవలం ఒకటి రెండు చోట్ల మాత్రమే రాఖీ దుఖాణాలు దర్శణమిచ్చేవి కానీ నేడు ప్రతి దుఖాణం ఎదుట రాఖీలను విక్రయించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో పాటు లైటింగ్‌లను ఏర్పాటు చేశారు. అంతే కాదు గతం కంటే రాఖీల ధరలు తారాస్థాయికి చేరాయనే చెప్పొచ్చు. వివిధ డిజైన్లలో, ఆకారాలలో రూపొందించిన రాఖీలను దుఖాణా దారులు ధరలను ఆకాశాన్నంటే విధంగా విక్రయిస్తున్నారనే వాదనలు లేకపోలేవు. ఏది ఏమైనా ఏడాదికోసారి వచ్చే రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముల్లు ఎంతో ఆప్యాయతగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా ఇల్లెందు పట్టణంలో సందడి వాతావరణ నెలకొందనే చెప్పుకోవచ్చు. అంతే కాదు రాఖీ సందర్భంగా రాఖీ కట్టిన అనంతరం నోరు తీపి చేసేందుకు తీసుకునే మిఠాయిలు సైతం ఆయా దుఖాణా దారులు వివిధ రుచులతో వెరైటీలతో స్వీట్లను సిద్ధం చేశారు. ఏది ఏమైనా రాఖీలు కొనుగోలు చేయడం, మిఠాయిలు తీసుకోవడంతో పట్టణంలో గతం కంటే నాలుగింతలు దుఖాణాల సంఖ్య పెరిగిందనే చెప్పుకోవచ్చు.

## ఇల్లెందులో 2కె రన్





**ఇల్లెందు, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో ఇల్లెందులో గురువారం 2కె రన్ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి జగదాంబ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వరకు 2కె రన్ కొనసాగింది. మున్సిపల్ కార్యాలయం నుంచి గోవింద్‌సెంటర్, కొత్తబస్టాండ్, బుగ్గవాగు, పాతబస్టాండ్ సెంటర్ల మీదుగా జగదాంబ సెంటర్ వరకు త్రివర్ణ పతాకాలు చేతపూని భోలో స్వతంత్ర భారత్‌కీ జై, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. పట్టణ ఐక్యతను చాటి చెప్పే విధంగా కుల, మత వర్గ విభేదాలులేకుండా కుల సంఘాలు, యూనియన్లు, వర్తక, వాణిజ్య సంఘాలు, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు, కార్మికులు, ప్రభుత్వ అధికారులు, మహిళలు, యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులతో త్రివర్ణ పతాకాన్ని ఊరేగిస్తూ ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, డిఎస్‌పి రమణమూర్తి, సీఐ బానోత్ రాజు, తహసిల్దార్ కృష్ణవేణి, కమీషనర్ అంకుషావలి, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్లు, అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో..

వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా ఇల్లెందు మండల అభివృద్ధి అధికారి అప్పారావు ఆధ్వర్యంలో ఇల్లెందు మండలం సుభాష్‌నగర్ పంచాయతీ కరెంట్ ఆఫీస్ ఏరియా నుంచి జేకే వరకు 2కె రన్ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఏపీఎం దుర్గారావు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు, డ్వాక్రా మహిళలు, వీవోఏ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలి నిర్వహించారు.

# వ్యవసాయ భూముల్లో ఎలాంటి పర్మిషన్ లేకుండానే బ్లాస్టింగ్

## అక్రమ బ్లాస్టింగ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి







**తిరుమలాయపాలెం ప్రభాతవార్త** మండలంలోని పిండిప్రోలు నుండి వెదుళ్ల చెరువు గ్రామం వెళ్లే రోడ్డు పక్క వ్యవసాయ భూమిలో చదును చేయుటకు, అందులో ఉన్న రాళ్లను తొలగించుటకు అట్టి భూమియజమాని కంప్రెషర్ మిషన్లతో జిలెటిన్ స్టిక్స్ వాడి రాళ్లను పగులగొట్టుచుండగా సమాచారం తెలుసుకున్న ఖమ్మం టాస్క్‌ఫోర్స్ సి.ఐ. రమేష్, సిబ్బంది వెళ్లి బ్లాస్ట్ నిర్వహిస్తున్న వ్యక్తులను పట్టుకొని నాలుగు కంప్రెషర్ ట్రాక్టర్లు, ఫ్యూజ్‌వైర్ 180 మీటర్లు, ఐడియల్ పవర్ జీఈల్ 30, జిఐ.వైర్ 100 మీటర్లు, డిటోనేటర్‌లు 150 స్వాధీనపరచుకుని తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ నందు నాలుగు కంప్రెషర్ ట్రాక్టర్లు వాటికి సంబంధించిన నలుగురు డ్రైవర్లను పోలీస్ స్టేషన్ నందు అప్పగించారు. బ్లాస్టింగ్‌కు మెటీరియల్ సప్లై చేసిన వలిగొండ గ్రామస్థుడు కె.నరసింహారావు బూడిదంపాడు ఎస్.కె.చోటేమియాలుగా గుర్తించినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమీపంలో ఉన్న గ్రానైట్ క్వారీలో అక్రమంగా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్నారని ఎన్నిసార్లు సంబందిత అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని అధికారులు పట్టించుకోకపోవడం వలన రాత్రి, పగలు తేడా లేకుండా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్నారని, బ్లాస్టింగ్ శబ్దాల ధాటికి సమీపంలో ఉన్న గ్రామాల ఇళ్లకు చేరికలు పడుతున్నాయని రైతులు, రైతు కూలీలు సమీప గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఇంటింటికి జాతీయజెండాను అందజేసిన భాజాపా నాయకులు



**అశ్వాపురం,ఆగష్టు11,ప్రభాతవార్త.** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా (హర్ ఘర్ తిరంగా)ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చిన ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు గురువారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ పతాకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్రనాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలైన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజల ఐక్యతను చాటేందుకు ఇంటింటా జాతీయపతాకాన్ని ఎగురవేయడానికి పతాకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య,ప్రధాన కార్యదర్శి కల్లూరి రామారావు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి,ఓబీసీ మోర్చా అధ్యక్షులు గోసుల రాములు,మహిళా మోర్చా అధ్యక్షురాలు సోమ కృష్ణకుమారి,నాయకులు సోమ వెంకటరెడ్డి,సురకంటి గంగారెడ్డి,జాలె రవీందర్‌రెడ్డి,మాదిరెడ్డి వెంకటరెడ్డి,బలబద్ర రామకృష్ణ,కొండాబత్తుల మార్కండేయులు,బండ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## 75వ స్వాతంత్ర దినోత్సవ ఫ్రీడమ్‌రన్



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని టేకులపల్లి , బోడు గ్రామంలో ఆజాద్ కా అమృత్ మహోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించిన ఫ్రీడమ్ రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో యంపీపీ భూక్య రాథ, ఎమ్మార్వో కె.వి శ్రీనివాసరావు, సీఐ వెంకటేశ్వరావు,ఎస్సై భూక్య శ్రీనివాస్,బోడు ఎస్సై బతిని రంజీత్ , నాయకులు భూక్య కిషోర్‌సింగ్, మూడ్ రమణ, హాతిరాంనాయక్, ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్,బోడ బాలునాయక్, సర్పంచులు, యంపిటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## జేకే-5 ఓసీలో జాతీయ పతకాల పంపిణీ



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓపెన్‌కాస్ట్ గనిలో గురువారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ఉద్యోగులందరికీ, ఒప్పంద కార్మికులకు గని ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, పంపిణీ చేశారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో సింగరేణి యాజమాన్యం ప్రతి ఉద్యోగి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆగస్టు 13 నుంచి ఆగస్టు 15 వరకు ఎగరవేయాలని నిర్ణయిచారని,ప్రతి ఒక్కక ఉద్యోగి వారి ఇళ్లపై జాతీయ పతాకాన్ని మూడు రోజులు పగలు, రాత్రి ఎగరవేయాలని యాజమాన్యం తెలిపిందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి సంజీవరావు, పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో జాతీయ పతాకం పంపిణీ

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



ఇల్లెందు పట్టణంలోని సింగరేణి పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులకు, సిబ్బందికి జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం మాట్లాడుతూ ఈనెల 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై మూడు రోజులపాటు జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని సూచించారు.

## ఘనంగా మొహరం వేడుకలు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



ఇల్లెందులో సీఎస్‌పీ బస్తీలో మొహరం వేడుకలను భక్తులు, ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం మొహరం సందర్భంగా కౌడు పీరీల వేడుకలను భక్తులు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక భక్తీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కుల మతాలకు అతీతంగా ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని మొహరం పండుగను నిర్వహించుకున్నారు. హజ్రత్ ఇమామ్ ఖాసీమ్ అషూర్‌ఖానాలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో పాల్గొని పూజలను నిర్వహించారు. ఈ వేడుకల్లో మాలిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పేటలో విజయవంతంగా 2కె రన్





**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** 75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో నిర్వహించిన 2కె రన్ కార్యక్రమం విజయవంతమైంది. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఈ కార్యక్రమాన్ని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ సమైక్యతను, సత్సంబంధాలను పెంపొందిస్తూ భారత దేశ ఐక్యతను, భారతీయులందరూ ఒకటేనని, కులమత బేధాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వం అని చాటిచెప్పిందే భారతదేశం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారతదేశ శక్తిని ప్రపంచ దేశాలలో చాటిచెప్పడానికి ఇది ఒక అద్భుతమైన కార్యక్రమని దాదాపు 2వేల మందితో ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఈనెల 13వ తేదీన 375 అడుగుల భారీ జెండాతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఇదే రకంగా అందరూ పాల్గొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, సిఐ బాలకృష్ణ, ఎస్ఐ చల్లా అరుణ, పలు పార్టీల నాయకులు, పలు శాఖల అధికారులు, పాత్రికేయులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధుడ్ని అన్నం ఫౌండేషన్‌కు తరలింపు



**కామేపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** అనాధ వృద్దుడ్ని ఐసిడిఎస్ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అన్నం ఫౌండేషన్‌లో చేర్పించారు. అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బాసిత్‌నగర్‌కు చెందిన అనాధ వృద్దుడు గత కొంత కాలంగా కామేపల్లి బస్ షెల్టర్‌లో నివాసముంటున్నారు. అయితే వయోభారం, అనారోగ్యం నేపథ్యంలో అతనికి ఆలనాపాలనా కరువైంది. ఈ నేపథ్యంలో ఆ వృద్దుని ఖమ్మం అన్నం ఫౌండేషన్‌కు చేర్పించేందుకు అవధూతేంద్ర భక్తమండలి కన్వీనర్ గొట్టిపర్తి శివాజీ, అన్నం ఫౌండేషన్ సభ్యులు కడవెండి వేణుగోపాల్, మద్దులపల్లి గ్రామానికి చెందిన యువకుడు జాలె శ్రీనుయాదవ్, ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్, హోటల్ నిర్వాహకుడు అజ్మీర భద్రునాయక్, ఎంపీపీ బానోత్ సునీతా రాందాస్‌నాయక్, సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, ఉప సర్పంచ్ అజ్మీరా అర్జున్, గ్రామపెద్దలు అంతోటి అచ్చయ్య, అజ్మీర రాజునాయక్, రామల్ల రాంమూర్తి, పోలూరి రామచంద్రయ్య, ఎన్‌వి రాకేష్, అజ్మీరా కుమార్, ఇస్లావత్ భీమానాయక్, జర్పల రమేష్‌లు కృషిచేశారు. ఈ విషయాన్ని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, తాహాశీల్దార్ జి.కృష్ణ, ఎస్సై అన్నం కిరణ్‌కుమార్, ఐసీడీఎస్ సీడీపీవో నారపరాజు దయామణి, సూపర్‌వైజర్‌లు వి.లలితమ్మ, ఎం.పార్వతిల దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో వారు స్పందించారు. వృద్దుడికి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు అందించి సీడీపీవో, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు డి.వసంత, ఎస్.సత్యవతి ఆటోలో తీసుకెళ్ళి అన్నం ఫౌండేషన్‌లో చేర్పించడం జరిగింది. అనాధ వృద్దుని పట్ల మానవతను చాటుకొని అన్నం ఫౌండేషన్‌కు అప్పగించి ఆదుకున్న వారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది చూపిన ప్రత్యేక చొరవ అభినందనీయం. ముఖ్యంగా జాలె శ్రీను యాదవ్, సీహెచ్ రమేష్, భద్రునాయక్, కందిబండ నరసింహారావు ప్రత్యేక చొరవను కూడా స్థానికులతో పాటు మండల వాసులు అభినందించారు.

## గ్రామాల్లో వజ్రోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో 75వ స్వతంత్ర్య భారత సప్తావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని గుర్రాలచెర్వు గ్రామ పంచాయతీలో సర్పంచ్ కలపాల దుర్గయ్య, కార్యదర్శి తేజ ఆధ్వర్యంలో 75అంకె ఆకారంలో మొక్కలతో ఏర్పాట్లు చేశారు. అదే విధంగా నారాయణపురం గ్రామంలో గ్రామస్థులు 2కె రన్ కార్యక్రమం భారత్‌మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిటిసి పాయం రమేష్, రాంబాబు, శ్రీనివాస్, దుర్గారావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# భట్టీ పాదయాత్రను జయప్రదం చేయండి



**వైరా, ఆగస్ట్11, ప్రభాతవార్త:** వైరా మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొని ఆయన మాట్లాడుతూ శుక్రవారం భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఆజాద్ కా గౌరవ్ పేరిట రాష్ట్ర సీఎల్‌పి నేత మల్లు భట్టీవిక్రమార్క చేపట్టిన పాదయాత్ర శుక్రవారం నాడు ఉదయం 9గంటలకు పల్లిపాడు నుండి పాదయాత్ర మొదలై వైరా మీదుగా స్టేజిపినపాక వరకు మధ్యాహ్నం 2గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ యాత్రలో వైరా నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రేస్ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని దిగ్విజయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కన్వీనర్ శీలం వెంకటనర్సిరెడ్డి, యడ్లపల్లి వీరయ్యచౌదరి, మాచర్ల నాగభూషణం, పొదిలి హరినాథ్, బోళ్ళ గంగారావు, ఫనితి శ్రీను, పమ్మి వెంకయ్య, చప్పిడి వెంకటేశ్వర్లు, దారావత్ శంకర్, బాలమర్తి నర్సింహారావు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన 16 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు

**వైరా, ఆగస్ట్11, ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లు మండలంలోని 16 మంది గురువారం ఖమ్మం వెళ్లి డిఆర్‌డివో విద్యాచందనను కలిసి వచ్చిన అనంతరం ఎంపిడివో వెంకటపతిరాజు విధుల్లో చేరుతున్నట్లు తెలిపి ఏపివో అనురాధను కలిశారు. పంచాయతీ సెక్రటరీలకు ఆయా పంచాయతీ పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్‌లు విధుల్లో చేరుతున్నట్లు రిపోర్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు గురుస్వామి, పద్మ, స్వర్ణలత, మల్లేశ్వరి, వెంకటరమణ, సుధాకర్‌రావు, విద్యాసాగర్, జయరాజు, నర్సింహారావు, అంబే ద్కర్, నాగేశ్వరరావు, మహ్మద్ రఫి, శ్రీనివాసరావు, క్రిష్ణారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.




## ఫ్రీడమ్ 2కె రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా




**దమ్మపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:** 75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం దమ్మపేటలో నిర్వహించిన ఫ్రీడమ్ 2కె రన్ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ వజ్రోత్సవాలు ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. సిఎం కెసిఆర్ పిలుపు మేరు నేడు దమ్మపేట నుండి మందలపల్లి వరకూ 2కె రన్ ఎంతో ఉత్సాహంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, తహశీల్దార్ స్వామి, ఎంపిడిఓ చంద్రశేఖర్, సిడిపిఓ జ్యోతి, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, మడివి దుర్గ, గారపాటి సూర్యనారాయణ, అబ్దుల్‌జిన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ



**దమ్మపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పట్వారిగూడెంలో గత మూడు రోజులుగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిసింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్‌జిటి, ఎల్‌పిసిహెచ్‌ఎం, ఎల్‌పి ఉపాధ్యాయులకు నిర్వహించిన ఈ శిక్షణలో ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానంపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు మెరుగైన సామర్థ్యాలు సాధించడంలో ఉపాధ్యాయులు ఏ విధమైన పద్దతులు అవలంభించాలో తెలియజేశారు. విద్యార్థులకు భాష సంబంధిత, భాషేతర విషయాలలో నైపుణ్యం కలవారిగా తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందని ఎంఇఓ కీసరి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి పి జగపతి, ఆర్‌పిలు మంజుశ్రీ, బి రాము, కరుణాకర్ తదితరులు వ్యవహరించారు.

## కొండ గొర్రెను స్వాధీనం చేసుకున్న అధికారులు



**దమ్మపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:** దమ్మపేట అటవీ అధికారులు గురువారం కొండ గొర్రెను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని నాగుపల్లి సెక్టార్ పరిధిలోని గొర్రెలగుట్ట గ్రామంలో అటవి జంతువు ఉందని సమాచారంతో అటవీ రేంజర్ వెంకటలక్ష్మి సిబ్బందితో వెళ్ళి కొండగొర్రెను స్వాధీనం చేసుకున్నారు. సోయం పెద్ద ముత్యాలు రెండు నెలల క్రితం మేకలు, గొర్రెలు అడవిలోకి తీసుకు వెళ్తూ ఉంటాడు. ఈ క్రమంలో ఆ గొర్రెలతో పాటు ఈ అడవి జంతువు వాటితో కలిసి వచ్చింది. అది తెలుసుకున్న అటవీశాఖ అధికారులు కొండగొర్రెను స్వాధీనపరచుకొని కిన్నెరసాని పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్, డి సత్యం, ఎఫ్‌బిఓ భవాని, బీట్ క్యాంప్ సిబ్బంది ఎస్ రాజేష్, కె వినోద్‌కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో ఉత్సాహంగా 2 కె ఫ్రీడం రన్

*కారేపల్లి, ఆగష్టు 11, ప్రభాతవార్త*

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో బాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆజాద్‌కీ అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకుని కారేపల్లిలో గురువారం 2కె ఫ్రీడం రన్ నిర్వహించారు స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో అధికారులు, యువకులు, విలేకరులు, గ్రామస్తులు,విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాలొ ్గన్నారు ఎంపిడివో కార్యాలయం నుండి బజ్యాతండా వరకు జరిగిన ఫ్రీడం రన్‌ను సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల కిషోర్ జెండా ఊపి ప్రారంభించగా అధికారులు ఎంపిడివో చంద్రశేఖర్, తాహాశీల్దార్ కోట రవికుమార్, సిఐ అరిఫ్ ఆలీఖాన్, జడ్పిటిసి వాంకుడోతు జగన్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావులతో పాటు ప్రజా ప్రతినిదులు,



అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు పూర్తికావస్తున్న తరుణంలో నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. నాటి స్వాతం త్ర్య సంగ్రామ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకుంటూ దేశభక్తిని ఇనుమడింపచేసేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈ 2కె రన్‌లో 500 మందికి పైగా పాల్గొనగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురికి అధికారులు బహుమతులు అంద జేసారు. 10వ తరగతి చదువుతున ్న ఎస్‌కె



అజీమ్‌పాషాకు ప్రథమ బహుమతి, 9వ తరగతి చదువుతున్న భూక్యా చరణ్‌కు ద్వితీయ బహుమతి, 7వ తరగతి చదువుతున్న బానోతు రాంచరణ్‌కు తృతీయ బహుమతి గెలుచుకోగా వీరికి ఎంపిడివో చంద్రశేఖర్ ఆంగ్ల నిఘుంటువును మండల అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు తెరాస నేతలు, అంగన్వాడీ ఉపాధా ్యయులు, ప్రజా ప్రతినిధులు, స్తానిక విలేకరులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జాతీయజెండాల పంపిణీ

*కారేపల్లి, ఆగష్టు 11, ప్రభాతవార్త*

మండలంలోని ప్రతి గ్రామంలో 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ పిలుపునిచ్చారు కారేపల్లిలో ఇంటింటికి జాతీయజెండాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు బస్టాండ్ సెంటర్ గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాల ప్రదర్శనను నిర్వహించారు ప్రతి ఇంట జాతీయ జెండాను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకోవాలన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు లభించిన స్వాతంత్ర్యం ముందు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. 12న రక్షాబందన్‌ను పురస్కరించుకుని కారేపల్లి సెంటర్‌లో ఎంపిపి మాలోతు శకుంతల , ఎంఎల్‌ఏకు రాఖీ కట్టారు. కారేపల్లి సినిమా హాల్‌లో విద్యార్థులతో కలసి గాంధీ సినిమాను వీక్షించారు. దళితబంధు యూనిట్ పొందిన కారేపల్లి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి ఫ్యాన్సీ షాపును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మండల తెరాస అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న బానోతు వీరన్న (చక్రం), వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, రైతుబంధు మండల కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, ఎంపిటిసిలు పెదబోయిన ఉమాశంకర్, రమేష్,



సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, ఆదెర్ల స్రవంతి, అజ్మీర నాగేశ్వరరావు, మండల బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, సొసైటీ డైరక్టర్ మర్సకట్ల రోశయ్య, ఎసీసి సెల్ అధ్యక్షులు బిందె రమేష్, షేక్ మజీద్‌పాషా, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కోటి నాయక్, షేక్ షఫీ, అధికారులు ఎంఆర్‌ఓ కె రవికుమార్, ఎంపిడివో ఎన్ చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, ఎస్‌ఐ కుశకుమర్, అంగన్వాడీ సూపర్వైజర్లు, పాల్గొన్నారు.

## రైతే రాజు అయినపుడే స్వాతంత్ర్యానికి సంపూర్ణ అర్థం

*కారేపల్లి, ఆగష్టు 11, ప్రభాతవార్త*

రైతులు తాను పండించిన పంటలకు తానే ధర నిర్ణయించుకుని రైతులే రాజు అయిన నాడు మన స్వాతంత్ర్యానికి సంపూర్ణ అర్థం వస్తుందని -ప్రజాపందా రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య అన్నారు. కారేపల్లిలో బుధవారం మాట్లాడుతూ వ్యవసాయాన్ని కార్పోరేట్ల వశం చేయడానికే కేంద్రం చట్టాలను తీసుకవచ్చింద న్నారు. సిఎం కెసిఆర్ ఇంటింటిపై జెండా ఎగురవేయమని కోరారని, మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తే అందరూ జెండాలు ఎగుర వేస్తారన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నా చాలా మంది రైతులకు రైతుబంధు పథకం అమలుకావటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు ప్రభుత్వ తప్పిదం వల్లనే ధరణిలోపాల వల్ల రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ గొడవలు సృష్టిస్తుదని ఆరోపించారు పోడు భూములకు పట్టాలిస్తామన్నా సిఎం హామీ ఏమైందని ప్రశ్నించారు .ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, అశోక్‌లు మాట్లాడుతూ భూ సమగ్ర సర్వే పేర్లతో డిజిటల్ రికార్డ్స్ ఆఫ్ తెలంగాణ చేస్తామ నిచెప్పి



ఆచరణలో అమలుచేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు అనంతరం డివిజన్ రైతుకూలి సంఘం నూతన కమిటి అధ్యక్షులుగా స్వర్ణపాక లక్ష్మీనర్సు, ఉపాధ్యక్షులు కె నరసయ్య, కార్యదర్శిగా కేలోతు లక్ష్మణ , సహాయ కార్యదర్శిగా వడ్డె వెంకటేశ్వర్లు, కోశాధికారులుగా చల్లా రాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కె లక్ష్మణ్, గుమ్మడి సందీప్,రాకేష్, దేవ్లా పాల్గొన్నారు

## రాఖీ ఆత్మీయత, ఐక్యమత్యాన్ని పెంచుతుంది

*వైరా,ఆగస్ట్11,ప్రభాతవార్త:*

అనాధల మధ్య ఏ బంధుత్వం లేకపోయినా సోదరభావం, ఆత్మీయత, ఐకమతనయం, పరస్పర సహకారాన్ని రాఖీ బంధం పెంచుతుందని, ఇది నేటి సమాజానికి చాలా మేలు చేస్తుందని ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత అన్నారు. గురువారం మధిరలోని అనాధల శరణాలయం సేవా సదనం నందు గుడిమెట్ల రజిత రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవా సదనంలోని అనాధలకు రాఖీలు కట్టారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ళు, అక్కాతమ్ముళ్ళు ప్రేమానురాగాలకు సూచికగా జరుపుకునే రాఖీ పండుగను అనాధల మధ్య జరుపుకోవడం వలన వారికి కుటుంబ బంధాలు, అనుబంధాలు తెలుస్తాయని అన్నారు. ఎవరూ లేని అనాధలకు అక్కలాగా వచ్చి రాఖీలు కట్టినందుకు అందరూ సంతోషించారని సేవా సదనం నిర్వాహకులు డాక్టర్ శీలా గుడిమెట్ల



రజితను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, నారి కుమార్, బాలాజి, అరవింద్, సాయిచరణ్, డానియల్, కమలాకర్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన లాల్‌మహ్మద్

*వైరారూరల్,ఆగస్ట్11,ప్రభాతవార్త:*

వైరా మండలం ఖానాపురం గ్రామానికి చెందిన నోముల కృష్ణకుమార్, శైలజ దంపతుల కుమారుడు తాండవకృష్ణ వివాహం పెనుబల్లి మండలం వి.ఎం.బంజర గ్రామానికి చెందిన చిట్లూరి ఉదయభాస్కర్‌రావు కళ్యాణి దంపతుల కుమార్తె శ్రీవిద్యతో జరిగిన వివాహ కార్యక్రమానికి జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్ హాజరై నూతన వ ధ ూ వ ర ు ల న ు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం గ్రామస్థులు పాల్గొన్నారు.






## చీమలపాడు యూత్ ఆధ్వర్యంలో పెళ్లిపత్రికల పంపిణీ

*కారేపల్లి, ఆగష్టు 11, ప్రభాతవార్త*

సింగరేణి మండలం చీమలపాడులో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ సందర్బంగా గురువారం చీమలపాడు యూత్ ఆధ్వర్యంలో వివాహ పత్రికతో పాటు గడియారాన్ని అందజేసారు. గ్రామంలో ప్రతి ఇంటికి వివాహ పత్రికను అందజేస్తూ 17న జరిగే రిసెప్షన్‌కు హాజరు కావాలని కోరారు

## రక్షాబందన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్‌ఏ

*కారేపల్లి, ఆగష్టు 11, ప్రభాతవార్త*

అన్నాచెల్లెళ్ల బంధాన్ని ఇనుమడింప చేసే రక్షాబంధన్ సందర్బంగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ సింగరేణి మండల ప్రజలకు గురువారం శుభాకాంక్షలు తెలిపారు కులమతాలకు అతీతంగా నిర్వహించే ఈ వేడుక రక్తసంబంధాలను బలోపేతం చేస్తూ కుటుంబంలో అందరూ మంచిగా ఉండాలని రక్షాబందన్ తెలుపతుందని అన్నారు. అనురాగం, ఆప్యాయతలు కలకాలం ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి సోదరీ తన సోదరుడి రక్తసంబంధాన్ని రక్షాబంధన్‌తో ముడివేస్తూ కోరుకుంటుందన్నారు.

## నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలి

*కారేపల్లి, ఆగష్టు 11, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన హరితహారంలో బాగంగా నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలని వైరా శాసనసబ్యులు లావుడా ్య రాములు నాయక్ అన్నారు. కారేపల్లిలో కెజిబివి, పోలీసు స్టేషన్‌లలో మొ క్కలు నాటారు. పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది మొక్కలను పెంచే కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తుందన్నారు. పరిసరాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించటమే గాకుండా వర్షాలు పడటానికి అడవుల ప్రాధాన్యత ఎంతో సంతరించుకుందన్నారు. ఇప ్పటికే పంచాయతీలలో అవెన్యూ ప్లాంటేషన్‌ల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయా సర్పంచ్‌లు, అదికారులు తీసుకుంటున్న చొరవను ప్రశంసించారు. ఖాళీ స్తలంలో తప్పనిసరిగా మొక్కలు నాటటంతోపాటు వాటి పరిరక్షణా బాధ్యతను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఓ రవికుమార్, ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, రూరల్ సిఐ ఆరీప్‌అలీఖాన్, ఎస్‌ఐ కుశకుమార్, సర్పంచ్‌లు, పాల్గొన్నారు

## మాదారంలో జాతీయ జెండాలు పంపిణీ

*కారేపల్లి, ఆగష్టు 11, ప్రభాతవార్త*

75వ స్వాత ంత్ర్య వజ్రోత్సవాల సందర్బంగా మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ ఆధ్వర ్యంలో ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలను పంపిణీ చేసారు. ప్రతి ఇంటి మీద జాతీయజెండా ఎగురవేయాలన్నారు. జెండా కింద పడవేయడంగాని, మలవటం గాని చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, కిలారు వెంకటేశ్వర్లు, కుర్రా శ్రీనివాసరావు, బానోతుకోటి కనకాచారి, తిరుపతయ్య, పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసాం : మాదారం సర్పంచ్

*కారేపల్లి, ఆగష్టు 11, ప్రభాతవార్త*

హరితహారంలో భాగంగా పంచాయతీకి నిర్దేశించిన మొక్కల పెంపకం లక్ష్యాన్ని పూరి ్త చేసినట్లు మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ తెలిపారు మండల పరిధిలోని మాదారంలో ఏర్పాటుచేసిన బృహత్ పల్లెప్రకృతి వనంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో మెగా ప్రకృతివనంలో 8వేల మొక్కలకు పైగా మొక్కలను పెంచేందుకు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ముందు స్తలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేసామని నీరు అందించే క్రమంలో పైపులైను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రకృతివనంలో అనేక రకాల పూలచెట్లు, పండ్ల చెట్లతోపాటు ఆయుర్వేదంలో ఉపయోగపడే మొక్కలను కూడా నాటుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్‌నాయక్, ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంటు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా 2కే రన్



**కల్లూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు, తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ 2కే రన్ కార్యక్రమం గురువారం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఆర్టిసి నూతన బస్టాండ్ వరకు జాతీయ త్రివర్ణ పతాకాలను చేతబూని భారత్ మాతాకీ జై.. అంటూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆర్డిఓ సూర్యనారాయణ, తహాశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్, ఎస్ఐ కె. వెంకటేష్, సిబ్బంది, ఎంపీఈఓ వీరస్వామి, డాక్టర్స్ పీఆర్ ఎఇ వెంకటేశ్వరరావు, పంచాయితీ ఈఓ కృష్ణారావు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, పలుశాఖల అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రై.స.స ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కమ్లి, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, ఎఎంసి డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, నాయకులు మేకల కృష్ణ, బైర్ల కాంతారావు, కళ్యాణ్ కిషోర్, కొర్రా నరసింహారావు, బొగ్గుల రామిరెడ్డి, నీలాద్రి డైరెక్టర్ బాణోత్ బాలు, సోషల్ మీడియా ప్రతినిధి ఏనుగుల అంజి, ఇర్ఫాన్, భూక్యా రాము నాయక్, ఖమ్మంపాటి రమేష్, అయిలూరి నాగిరెడ్డి, పలు విద్యా సంస్థల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టూకే రన్‌లో జేవీఆర్ కళాశాల ఎన్ఎస్.ఎస్, ఎస్‌సీసీ విద్యార్థులు

**సత్తుపల్లి,ఆగస్టు 11, ప్రభాతవార్త:**

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పోరాట యోధులను,వారి త్యాగాలను స్మృతిస్తూ దేశ వ్యాప్తంగా ఈ నెల 8 నుంచి 22 వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన 'ఆజాదిక అమృత్ ' దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం టూకె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోస్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు 60 మంది పాల్గొన్నారు. ఈ టూకే రన్ స్థానిక జ్యోతి నిలయం నుంచి ప్రారంభమై మాధురి పంక్షన్ హాల్ వరకు సుమారు 2. కి. మీటర్ల వరకు

కొనసాగింది. ఈ కార్యక్రమంలో జేవీఆర్ కళాశాల ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి. బంగారి,



ఎన్‌సీసీ కేర్ టేకర్ కె. మధు, ఎం. రాంబాబు, ఆర్. రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన ఎంపిపి

**తల్లాడ, ఆగస్టు 11, ప్రబాతవార్త**

ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు గురువారం మండలంలో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో అగ్రికల్చర్ అధికారులతో ఈ నెల 13న జరగబయే వజ్రోత్సవ వేడుకలలో భాగంగా రక్తదాన శిబిరాలు, జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించే తదితర కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవీంద్రారెడ్డి, ఎవో తాజుద్దీన్, వివిధ గ్రామాల ఏఈఓలు పాల్గొన్నారు గోపాలపేటలో పేరసాని లోకేశ్వరరావు రజని దంపతుల కుమారుడు గోవర్దన్-త్రివేణిల వివాహ వేడుకకు హాజరై అక్షింతలు వేసి దీవించారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్ గోవిందు శ్రీనివాసరావు, తెరాస మండల నాయకులు నన్నా చిన్న తిరుమలరావు, కూచిపూడి వెంకటేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు. మిట్టపల్లి పంచాయతీలో గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొబ్బల సత్యనారాయణ సోదరుడు రంగారావు కృష్ణ నారసాయిల వివాహ మహోత్సవ వేడుకకు ఎంపిపి హాజరై అక్షింతలు



వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు కొండపల్లి చంద్రశేఖర్‌రావు, గ్రామ రైతు సమస్యలను సమితి అధ్యక్షులు దొబ్బల సత్యనారాయణ స్థానికులు పాల్గొన్నారు

## అన్నారుగూడెం పాఠశాలలో అమృత మహోత్సవం

**తల్లాడ, ఆగస్టు 11, ప్రబాతవార్త**

అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సా వతంత్ర్య అమృత మహోత్సవాలలో భాగంగా విద్యార్థులు 75 ఆకారంలో గాంధీ విగ్రహం వద్ద కూర్చుని ప్రత్యేకత చాటారు. 75 సంవత్సరాలు స్వాతంత్ర్య అమృత మహోత్సవంలో బాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయ జెండాతో ప్రత్యేక ఆకర్షణగా నిలబడ్డారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన వీరు త్యాగాలను విద్యార్దులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు మాదినేని నర్సింహారావు, పి రామారావు, పులి వెంకటేశ్వర్లు, ఎం ఎం రాజకుమారి, టి సుశీల, వై సుచరిత, బి వీరన్న పాల్గొన్నారు

**బిజెపి ఆద్వర్యంలో:** భారతావనికి 75 సంవత్సరాల స్వతంత్ర్య వేడుకల





సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆజాదీకా అమృత మహోత్సవంలో బాగంగా గురువారం అన్నారుగూడెంలోని ఉన్నత పాఠశాల విద్యార్దులకు దేశ స్వాతంత్ర్యం, దేశభక్తి వివరించి జాతీయ జెండాలు పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో బాజపా మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు

## వానాకాలం పంటల నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

**తల్లాడ, ఆగస్టు 11, ప్రబాతవార్త**

మండల పరిదిలోని బాలపేటలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల వానాకాలం 2022 పంటల నమోదును పరిశీలించారు బాలపేట రెవిన్యూ గ్రామంలో 20 సర్వే నెంబర్లలో రైతులు సాగుచేసిన వరి, పత్తి, పెసర, మిర్చి తదితర వానాకాలం పంటలను క్రాప్‌బుకింగ్ యాప్ లో నమోదు చేసారు గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను స్తానిక రైతులు, రైతుబంధు సమితి సభ్యులతో కలసి స్వయంగా క్షేత్రాలకు వెళ్లి పరిశీలించారు. అనంతరం ఎఇఓలకు నమోదు చేయాలని, పెండింగ్



రైతుబీమా నమోదు,పిఎం కిసాన్ ఇకెవైసిలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా బాలపేటలోని విత్తన ఎరువులు, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎండి తాజుద్దీన్, వ్యవసాయవిస్తరణ అధికారులు పాల్గొన్నారు

### *రజక వృత్తిదారుల సంఘ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి*

**తల్లాడ, ఆగస్టు 11, ప్రబాతవార్త**

తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం ఖమ్మం జిల్లా ద్వితీయ మహాసభ ఈనెల 16న తెల్దారుపల్లి స్టేజీ వద్ద ఫంక్షన్‌హాల్‌లో జరుగుతుందని ఈ మహాసభకు డివిజన్ నుండి రజక వృత్తిదారులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు కోరారు.ప్రభుత్వం రజకులను చిన్నచూపు చూస్తుందని ఇప్పటికైనా ప్రబుత్వం స్పందించి రజకుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఎం నరసింహారావు కరపత్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముచ్చింతల చెన్నయ్య,కొమరాజుల రాములు, తాళ్లూరి రాములు,ఉపేందర్ వెంకటి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## పెనుబల్లిలో వజ్రోత్సవాల ర్యాలీ



**పెనుబల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వియం. బంజర్ రింగ్ సెంటర్లో 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ద్విసప్తాహ సంబరాల వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వియం. బంజర్ రింగ్ సెంటర్ నుండి బయ్యన్నగూడెం చౌరస్తా వరకు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయితీ సర్పంచ్‌లు, మండల ప్రజాప్రతినిధులు, మండల ఎంపిటిసిలు, పోలీస్ యంత్రాంగం, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, వైద్య అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొని దేశసమైక్యతను చాటారు.

## విధుల్లో చేరిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు



**కల్లూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ స్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో చేరినట్లు ఎంపిడిఓ రవికుమార్, ఏపిఓ హేమమాలిని తెలిపారు. 2020 మార్చి 19న విధుల నుంచి తొలగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2022 మార్చి 15వ తేదీన అసెంబ్లిలో ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామి ఇవ్వడంతో గురువారం కల్లూరు మండల పరిధిలోని ఉపాధి హామి ఫిల్డ్ అసిస్టెంట్లు 17 మందిని విధుల్లోకి తీసుకున్నట్లు వారు తెలిపారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక ' రక్షా బంధన్ '



**సత్తుపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలోని విశ్వశాంతి ప్లే స్కూల్‌లో గురువారం పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారు చేసినటువంటి రాఖీలను బాలికలతో బాలురకు కట్టించి స్వీట్లు తినిపించారు. అనంతరం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాల బంధం పటిష్టంగా ఉంచేదే రక్షా బంధన్ అని రాఖీ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్లే స్కూల్ టీచర్లు పద్మ ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేయండి

*నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:*

ప్రతి ఇంటి పై జాతీయ జండాను ఎగురవేయాలని శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం ఆయన ఇంటింటికి వెళ్ళి జండాలను పంపిణీ చేసారు. పిఎస్సార్ సెంటర్ నందు జాతీయ పతాకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వజ్జా రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపలి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, మండల పరిషత్ కోప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్దానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాజపుత్ర శ్రీనివాససింగ్, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ బాజా నాగేశ్వరరావు, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, పట్టణ టిఆర్ఎస్ కార్యదర్శి, మండల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గొలుసు రవి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, మండాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, సామాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



### టూకే రన్ విజయవంతం

నేలకొండపల్లి నందు నిర్వహించిన టూకే రన్ విజయవంతమైంది. ముజ్జుగూడెం క్రాస్‌రోడ్ నుంచి బౌద్ధస్దూపం వరకు ఉదయం జరిగిన టూకే రన్‌ను నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య జండా ఊపి ప్రారంభించారు. అనంతరం బౌద్ధస్దూపం వద్ద జాతీయ జండాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపలి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఎస్సై జి.స్రవంతి, మండల పరిషత్ కోప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్దానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాజపుత్ర శ్రీనివాససింగ్, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ బాజా నాగేశ్వరరావు, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, పట్టణ టిఆర్ఎస్ కార్యదర్శి, మండల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గొలుసు రవి, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, సామాల కోటేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిద రాజకీయ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ రహదారి విస్తరణకు ఎమ్మెల్యే రూ.50లక్షల ఆర్ధిక సహాయం

*కూసుమంచి ఆగస్టు 11 ప్రభాతవార్త*

మండలంలోని జీళ్లచెరువు గ్రామంలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే రహదారి విస్తరణకు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి తన స్వంత ఖర్చు రూ.50లక్షల రూపాయలను అందించారు. గుట్టమీదకు వాహనాలు వెళ్లే రహదారి ఇరుకుగా ఉండి వర్షాలు పడ్డ సమయంలో తరచుగా ప్రమాదాలకు గురవుతుండటంతో గతంలోనే విస్తరణ పనుల మీద ఆలోచన ఉన్న ఎమ్మెల్యే కందాళ రహదారి విస్తరణకు రూ.50లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలుపగా వెంటనే పనులు ప్రారంభించమని, ఖర్చు తానే స్వయంగా భరిస్తానని తెలిపారు. అందులో భాగంగా గురువారం కందాల సతీమణి విజయలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, గ్రామసర్పంచ్ కొండ సత్యం, ఎంపిటిసి ఉమ, గ్రామస్థులు ఎమ్మెల్యే కందాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రజలకు ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలు అందజేశారు. గ్రామంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడ్డు నరేందర్, ఎంపిపి బాణోత్ శ్రీనివాస్, ఆత్మా చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, ఎం.డి.ఆసిఫ్‌పాషా, ఆలయ ఈవో నారాయణాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ రాందాసు తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుడు పట్ల మానవత్వం చాటుకున్న స్నేహితులు

*తిరుమలాయపాలెం ఆగస్టు 11 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95వ విద్యా సంవత్సరం చదువుకున్న పూర్వ విద్యార్థులలో ఒకరు పిండిప్రోలు గ్రామానికి చెందిన పెరుగు ఉపేందర్ (45) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా అతని కుటుంబానికి ఉపేందర్‌తో కలిసి చదువుకున్న తోటి స్నేహితులు ఆర్థిక సహాయంగా రూ.40వేల రూపాయలను ఉపేందర్ కుటుంబానికి అందజేశారు. మృతిచెందిన ఉపేందర్ కుమార్తె పేరు మీద పిండిప్రోలు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి తోటి స్నేహితులు మానవత్వం చాటుకున్నారు. ఎప్పుడో 25 సంవత్సరాల క్రితం చదవుకున్న ఇప్పటికీ విద్యార్థులు ఒకరిని ఒకరు మర్చిపోకుండా ఉపేంద్ర కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మీగడ సైదులు, మేకల సత్యనారాయణ, రామనబోయిన వెంకటేశ్వర్లు, మడికంటి స్కైలాబ్, పులుగుజ్జు ఉపేందర్, ఊడుగుల బిక్షం, నామా శరత్, ఊడుగుల కృష్ణమూర్తి, రెడ్డిమళ్ల నరేందర్, గంధం ఉపేందర్, మీగడ కాటంరాజు, గుర్రాల రాజ్‌కుమార్, రాయల స్పందన, చామకూరి సరిత కన్నోజు ఉమారాణి పాల్గొన్నారు.



## వజ్రోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

*బోనకల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :*

స్వతంత్ర భారత వజ్రోత్సవంలో భాగంగా గురువారం ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆద్వర్యంలో కెవిఎం జడ్పీఎస్ఎస్ హైస్కూల్ మహిళా విద్యార్థుల కబడ్డి పోటీలు విద్యార్థులచే వాలిబాల్ ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం జాతీయ నాయకుల పోటోలు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు వారి గుర్తుగా పంచాయితీ కార్యాలయం నందు ఏర్పాటు చేశారు. అనంతరం ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ మైక్ ప్రచారం ద్వారా ఐకెపి అంగన్వాడీ ఆశాలు మల్టీ పర్పస్ సిబ్బందిచే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఐకెపీ లావూరి ఝాన్సీ, ప్రధానోపాద్యాయులు రమేష్, పీఈటి మాదవరావు, పుష్పావల్లి ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి పరశురామ్, అంగన్వాడీ టీచర్లు పద్మ, హుస్సెన్ బీ, గౌరమ్మ, ఆశా కార్యకర్తలు కళావతి,రత్నకుమారి, భవానీ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.




### జాతీయ జెండాలు పంపిణీ



*తిరుమలాయపాలెం ఆగస్టు 11 ప్రభాతవార్త*

75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని మేడిదపల్లి గ్రామపంచాయతీలో గురువారం గ్రామస్థులకు జాతీయ జెండాను పంపిణీ చేసిన సర్పంచ్ బండ్ల విజయసురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సూచనల మేరకు గ్రామాల్లో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని మార్గదర్శకాలకు అనుగుణంగా మేడిదపల్లి గ్రామంలో జాతీయ జెండాలను అందించటం జరిగిందని ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయజెండాను ఎగురవేయాలని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర తెలుసుకోవాలని గ్రామాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి ఉన్నత చదువులు చదివించి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా తీర్చిదిద్దాలని ఆమె కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ యర్ర పుష్పలత, ఉప సర్పంచ్ మోర ఉపేందర్‌రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ పాలె ఉపేందర్, ఆశ వర్కర్స్, అంగన్‌వాడీ టీచర్స్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

### 2కె రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కందాల



*కూసుమంచి ఆగస్టు 11 ప్రభాతవార్త*

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా గురువారం కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించిన 2కె రన్‌ను ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో గల జాతీయ రహదారి వద్ద నుండి జాతీయ జెండాలు చేతపట్టుకుని ఎమ్మెల్యే కందాలతో పాటు ప్రజా ప్రతినిదులు, అధికారులు, నవోదయ విద్యాలయ విద్యార్థులు పలు పాఠశాలల విద్యార్థులు పోలీస్ అధికారులు ఖమ్మం రూరల్ ఏసీపీ భసవారెడ్డి, సి.ఐ. సతీష్, ఎస్.ఐ. సందీప్‌ల ఆధ్వర్యంలో రన్ ప్రారంభించి జై జవాన్, జై కిసాన్, భారత్‌మాతాకి జై అంటూ నినాదాలతో మండల కేంద్రం వరకు రన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2కె రన్‌లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసి అనంతరం వారిని బస్సులో వారి గమ్యస్తానాలకు చేర్చారు. 2కె రన్‌లో ఎంపిపి బానోత్ శ్రీనవాస్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మా చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, పిహెచ్‌సి ప్రధాన వైద్యుడు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, ఎం.డి.ఆసిఫ్‌పాషా, మల్లీడి వెంకన్న, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు తంగెళ్ల బుచ్చిబాబు, గ్రామసరపంచ్ చెన్నమోహన్, గ్రామశాఖ అధ్యక్షుడు కొక్కిరేణి సీతారాములు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిడివో కరుణాకర్‌రెడ్డి, ఎంపివో రామచంద్రరావు, తహశీల్దార్ మీనన్ తదితరులు పాల్గొన్నారు.

## వివక్షకు గురౌతున్న బేడ బుడగ జంగాలు

*బోనకల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :*

బేడ బుడగ జంగం పేరుతో పిలువబడుతున్న కులం నేడు ఏలాంటి అభివృద్ధికి నోచుకోకుండా వుంది. వారి జీవితాలలోకి తొంగిచూస్తే 75 ఎండ్ల స్వాతంత్ర్య ఎంతటి ఎక్కిరింతగానో కనిపిస్తుంది. బేడ బుడగ జంగం కులంగా మారకముందు పూర్తిగా వీరికి తెగ లక్ష్యణాలున్నాయి. వేల సంవత్సరాలు చరిత్రలో వీరి మూలాలు కనిపిస్తాయి. కథలు చెప్పుకుంటూ బిక్షాటన చేస్తూండే ఈ యాచక సంచార తెగ గత 20 సంవత్సరాల నుండి క్రమంగా స్దిరనివాసం వైపు నడుస్తున్నది. భారతీయ కుల సమాజంలో సహ జంగా ఉండే అమానవీయపు కుల వ్యవస్థ లక్షణాలకు చాలా కాలం దూరంగా ఉన్నా ఈ తెగ గ్రామ జీవితాల్లో భాగం కావడం ప్రారంభం అయినాక జంగం కులంగా పరిణామం చెందింది. బేడ బుడగ జంగాలు వీర శైవాన్ని ఆచరించేవారు. వీరశైవం సన్నగిల్లిన తర్వాత జంగాలు అనేక కులాలుగా చీలిపోయినప్పుడు యాచకులుగా మారిన ఒక తెగకు బేడ జంగమని పేరు వచ్చింది. బేడ అనేపదానికి కన్నడ బాషలో యాచన అనే అర్ధం ఉంది. వీరు కర్ణాటక, తమిళనాడు,మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంల్లో నివసిస్తున్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో వీరు పిలవబడుతున్నప్పటికి వీరి ఆచార సాంప్రదాయాలు, జీవన విధానంలో ఏకత్వం ఉంటుంది.

# బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి

**మతాల పేరుతో అల్లర్లకు ప్రేరేపిస్తున్నారు**

**పోడు రైతులకు పట్టాలివ్వాలి**

**సీఎల్పీ నేత భట్టి విక్రమార్క డిమాండ్**

*ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం*

స్వాతంత్ర్య సంగ్రామంలో విరోచితంగా పోరాడిన ముస్లిం మైనార్టీల చరిత్ర లేకుండా చేయాలని బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గురువారం ఆజాదీకా గౌరవ్ యాత్రను మూడవరోజు ఖమ్మంలో నిర్వహించారు. గోపాలపురం, వెంకటాయపాలెం, తనికెళ్ల, కొణిజర్ల మీదుగా రాత్రికి పల్లిపాడుకు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా కొణిజర్లలో ఏర్పాటు చేసిన



మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో హిందువులతో పాటు ముస్లింలు, మైనార్టీలు పెద్దఎత్తున పాల్గొన్నప్పటికీ వారి చరిత్ర లేకుండా చేయాలని బిజేపీ దుర్మార్గంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.

**పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి**

అకాల వర్షాలు, గోదావరి వరద ముంపుతో నష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఎకరానికి 15వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట పొలాలు నీట మునిగి నెలరోజులు కావస్తున్నా క్షేత్రస్థాయిలోకి అధికారులను ప్రభుత్వం పంపించకుండా జాప్యం చేయడంపై మండిపడ్డారు. అధికారులను పంట పొలాలకు పంపించి పంటనష్టం అంచనా వేయించాలని ప్రభుత్వానికి సూచించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు అవుతున్న ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. పోడు రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరైంది కాదన్నారు. పోడు సాగు చేస్తున్న రైతులను గుర్తించి వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇవ్వడం చేతకాకుంటే పోడు చేసే రైతుల జోలికి ప్రభుత్వం పోవద్దని హెచ్చరించారు. పోడు రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్రం, దొబ్బల సౌజన్య, వైరా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బానోతు బాలాజీనాయక్, కాంగ్రెస్ మండల ఇన్‌ఛార్జి వడ్డే నారాయణరావు, ఎంపీటీసీలు వడ్డే రమాదేవి, బానోతు పద్మ, ఎ.కృష్ణార్జున్‌రావు, డి.నాగమణి, సర్పంచులు కృష్ణారావు, దానియేలు, కమటాల రేణుక, జిల్లా మహేష్, కాంగ్రెస్ నాయకులు కె.కిషోర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వజ్రోత్సవం

**- మణుగూరులో 2వేల మందితో భారీ ఫ్రీడమ్‌రన్**

**- ప్రతిఒక్కరు వజ్రోత్సవాల్లో భాగస్వాములు కావాలి**

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు11:*




మణుగూరు మండలంలో అత్యంతఘనంగా వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా గురువారం మణుగూరు పట్టణంలో 2000మంది ప్రజలతో ఫ్రీడమ్‌రన్ నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని కిన్నెర కళ్యాణమండపం నుంచి సురక్షా బస్టాండ్ వరకు అక్కడి నుంచి పూలమార్కెట్ ఫ్రీడమ్‌రన్ నిర్వహించి ఇండియామ్యాప్ ఆకారంలో మానవహారం నిర్వహించారు. తొలుత ఫ్రీడమ్‌రన్‌ను ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జెండాఊపి ప్రారంభించి రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ.. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సం వత్సరాలు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా దేశవ్యాప్తంగా కొనసాగుతున్న వేడుకల్లో భాగంగా రాష్ట్రప్రభుత్వం వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తుందన్నారు. ఇందులోభాగంగానే ఫ్రీడమ్‌రన్ నిర్వహించడం జరిగిందని, ఈ నెల 22వ తేదీ వరకు వజ్రోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యపోరాట యోధులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో ప్రగతిపయనం కొనసాగాలన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం దిశగా ఆదర్శవంతమైన పల్లెలు, పట్టణాలు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ ముత్యం రమేష్, తహశీల్దార్ కే.నాగరాజు, ఎంపీడీవో వీరబాబు, ఎంఈవో వీరస్వామి, ఎంపీవో వెంకటేశ్వర్లు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్ బచ్చల భారతి, మణుగూరు మండల, పట్టణ ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఆయాశాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



# కళాకారులు పెద్దసంఖ్యలో భాగస్వామ్యం కావాలి

**అదనపు కలెక్టర్ ఎన్.మధుసూధన్**

**14న భక్తరామదాసు కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు**

*ఖమ్మం ప్రభాతవార్త ఆగష్టు 11*

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు పురస్కరించుకొని ఈనెల 14న ఆదివారం స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సాంస్కృతిక కార్య క్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనవలసిందిగా అదనపు కలెక్టర్ అన్నారు. ఒగ్గుకథ, జానపద, కూచిపూడి, భరతనాట్యం, కోలాటం, చిందయాక్షగానం, బంజారా, డప్పు, బుర్రకథ, పల్లెసుద్దులు తదితర అన్ని కళారూపాల్లో ప్రదర్శనలు ఇవ్వవచ్చని ఆయన తెలిపారు. ప్రదర్శనల్లో దేశభక్తి, జాతీయభావానికి సంబంధించిన శీర్షికలు ఉండాలన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో పాలుపంచుకోవడం ఒక సువర్ణ అవకాశంగా భావించి కళాకారులు పెద్దసంఖ్యలో భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. స్వచ్ఛందంగా పాల్గొనే వారు నేడు శుక్రవారం సాయంత్రం 5 గంటల లోగా జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

*కొత్తగూడెం, ఆగస్టు 11 - ప్రభాతవార్త:*




జిల్లా ప్రజలకు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముడు అనురాగానికి ప్రతీక అని చెప్పారు. సోదరీమణులకు ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసాను అందించడమే ఈ పండుగ ప్రత్యేకత అని చెప్పారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారం ఈ పండుగని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న ఈ శుభ తరుణంలో రక్షాబంధన్ వేడుకలు రావడం శుభపరిణామం అని అన్నారు.

# వజ్రోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని సూపర్‌బజార్ సెంటర్ నందు గల శ్రీకోమల హై స్కూల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ముందుగా ప్రార్థన అనంతరం 75 స్వాతంత్ర్య ప్రతిబింబించే విధంగా విద్యార్థులచే 75వ నెంబర్ రూపొందించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పలివెల రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల్లో స్ఫూర్తి నింపుతున్నాయి

**-పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్**

*ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 11*



అమరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో గురువారం ఉదయం ఫ్రీడం 2కె రన్‌ని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్‌తో కలిసి ఛైర్మన్ ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం వరకు రెండు కిలోమీటర్ల మేర ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్లేయుల నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చే క్రమంలో ఎంతో మంది అమరులయ్యారని వీరందరినీ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ కార్యక్రమాలు ప్రజల్లో స్ఫూర్తిని నింపుతున్నాయని పేర్కొన్నారు. ఫ్రీడమ్ రన్‌కు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, యువకులు, పాఠశాలల విద్యార్థులు అన్ని వర్గాలవారు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారని తెలిపారు. జాతీయ సమైఖ్యతను పెంపొందించటానికి ఫ్రీడం రన్ దోహదపడుతుందని చెప్పారు. ఇంటర్నేషనల్ అథ్లెటిక్ పోటీలు 100 మీటర్ల పరుగులో 4వస్థానంలో నిలిచిన పవన్ కుమార్ క్రీడా జ్యోతిని పట్టుకొని పరిగెత్తుతుండగా యువత, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది పెద్దసంఖ్యలో జాతీయత నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. 2కెరన్ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, ఎన్.మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపి శబరీష్; జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ లక్ష్మీప్రసన్న, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.